Licensed to post without Prepayment No. J/Nellore/003/15-17 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03

నెల్లూరు, 17.06.2016, శుక్రవారం | సంపుటి : 36 సంచిక : 02 | పేజీలు : 12, వెల : ₹ 5



ISO 9001-2008

Dr. A.Swaroop Kumar Reddy, M.D.S.,
Professor - Department of Conservative Dentistry
Specialist - Cosmetic, Lasers & Implant Dentistry


CARE
SUPER SPECIALITY
DENTAL HOSPITAL
16-1/72, Pogathota, Nellore -524 001, (A.P.)
Ph: 0861-2303300, 6555555

Reimbursement Facility For
State Government, APSPDCL & SHAR Employees

# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి   సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి

www.lawyerteluguweekly.com



## 'రాజ్య'నాయకుడు

**వరుసగా నాలుగోసారి**
**పెద్దల సభలోకి భారతదేశపు బాటసారి**

నెల్లూరుజిల్లా రాజకీయ చరిత్రలో నేటితరం వారేకాదు, రేపటితరం వాళ్లు సైతం చెప్పుకోదగ్గ రాజకీయ దిగ్గజం, భారతీయ జనతాపార్టీ జాతీయ నాయకులు ముప్పవరపు వెంకయ్యనాయుడు వరుసగా నాలుగోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. గత మూడు దఫాలు కర్నాటక రాష్ట్రం నుండి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన ఆయనను ఈసారి బీజేపీ అధిష్టానం రాజస్థాన్ రాష్ట్రం నుండి రాజ్యసభకు పంపింది. దీంతో వరుసగా నాలుగుసార్లు రాజ్యసభకు ఎన్నికైన ఘనతను ఆయన తన ఖాతాలో వేసుకున్నాడు. తమ రాష్ట్రం నుండి రాజ్యసభకు ఎన్నికైన వెంకయ్యను రాజస్థాన్ ముఖ్యమంత్రి వసుంధరరాజే సింధియా అభినందించారు.

బీజేపీ వంటి సిద్ధాంతాలు, నిబంధనలు ఖచ్చితంగా పాటించే పార్టీలో ఒకే నాయకుడిని నాలుగుసార్లు రాజ్యసభకు ఎంపిక చేయడం ఆషామాషీ కాదు. పార్టీ పట్ల వెంకయ్య నిబద్ధత, ప్రభుత్వంలోనూ, పార్టీలోనూ ఆయన అవసరాన్ని గుర్తించే ఆయనను రాజ్యసభకు ఎంపిక (మిగతా 11వ పేజీలో)



ఆచరణ సాధ్యం కాని హామీలు ఒక్కోసారి మెడకు బలంగానే చుట్టుకుంటుంటాయి. ఒక్కోసారి వంద అనకొండల నుండి బయటపడినా ఒక్క మట్టిపాము కరిచి చచ్చిపోతుంటారు.

• కుల కాష్టంలో రాష్ట్రం

## దడ పుట్టిస్తున్న ముద్రగడ

ఒక వాగ్దానం చేస్తే అది అమలు చేసేదిలా ఉండాలేగాని, గాలికొదిలేసేదిలా ఉండకూడదు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు అమాయకులు, నిస్సహాయులు. తమలో అసంతృప్తి, కోపం వున్నా వాటిని ప్రభుత్వంపై ఏ రూపంలోనూ చూపలేరు. తమ కోపాన్ని చల్లార్చుకునే అవకాశం మళ్ళీ ఎన్నికల దాకా (మిగతా 11వ పేజీలో)




ఈ నెల 18న

## 'దేశం'లోకి విపిఆర్

ముఖ్యమంత్రిచే విపిఆర్ విద్య, వైద్యం ప్రారంభం 2లో

సేవా సారధిని

ఆదరించండి... ఆశీర్వదించండి...!





ప్రియ నెల్లూరీయులారా....

గత రెండు దశాబ్దాలుగా సేవే శ్వాసగా, సేవే బాసగా, సేవే పరమావధిగా
తన సేవల ద్వారా నెల్లూరీయుల గుండెల్లో పదిలమైన స్థానాన్ని పొంది
VPR ఫౌండేషన్ ద్వారా విపిఆర్ విద్యని, విపిఆర్ వైద్యాన్ని
పేద బడుగు బలహీన వర్గాల బాగు కోసం అందిస్తున్న
సేవాతత్పరుడు, అపర దానకర్ణుడు, మంచివాడు, మనవాడు
శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు
తన సేవా పరిమళాలను జిల్లా వ్యాప్తం చేసి,
అందరికీ అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా
తెలుగుదేశం పార్టీని వేదికగా చేసుకుని
నవ్యాంధ్ర ముఖ్యమంత్రివర్యులు
శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి సమక్షంలో
తెలుగుదేశం పార్టీలో చేరుతున్న తరుణంలో...
మూర్తీభవించిన మంచితనాన్ని మనమంతా ఆశీర్వదిద్దాం...
మీరంతా కదలిరండి... మంచి మనిషి కోసం తరలిరండి.

వేడుక:
తే.18.06.2016ది, శనివారం
మధ్యాహ్నం 12గంటలకు

ఇట్లు:
శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారి
ఆప్తులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులు.

వేదిక:
విపిఆర్ కన్వెన్షన్ సెంటర్
కనుపర్తిపాడు, నెల్లూరు.

# చదువుల ఒడి... పేదోడి గుడి... విపిఆర్ బడి

ముఖ్యమంత్రిచే జూన్ 18న ప్రారంభం

ఇక్కడ డబ్బుకు విలువ లేదు. స్తోమతకు స్థానం లేదు. కేవలం పేదోడే ఇక్కడ రారాజు. అన్ని లక్షలు పెట్టాం, అంతపెద్ద బడిలో మా పిల్లల్ని చేర్పించాం అని బీరాలు పలికే వారికి ఇక్కడ ప్రవేశం లేదు. ఇది కేవలం పేదోళ్ల బడి, బడుగుల గుడి, చదువుల వాడి అదే వి.పి.ఆర్. విద్య.

బహుశా భారతదేశంలోనే ఇదే తొలి బడి కావచ్చు. కేవలం పేదరికమే అర్హతగా, మంచి మేధస్సే పెట్టుబడిగా క్రమశిక్షణ, నాణ్యమైన విద్య కట్టుబడిగా ఆవిష్కరింప బడుతున్న అతి గొప్ప ప్రాంగణం వి.పి.ఆర్ విద్య.

విశాలమైన విస్తీర్ణంలో అంతే విశాల మైన తరగతి గదులతో ఔరా..! అనిపించే స్థాయిలో నిర్మించబడిన భవనంలో ఈ విద్యాలయం ప్రారంభింపబడుతోంది. ఇక్కడ యూనిఫాం ఫ్రీ, పుస్తకాలు ఫ్రీ, మధ్యాహ్నం భోజనం ఫ్రీ, స్కూలుకు రావడానికి, తిరిగి ఇంటికి వెళ్ళడానికి రవాణా ఫ్రీ... అంతేకాదు ఇక్కడ పనిచేసే సిబ్బందికి కూడా కార్పొరేట్ స్కూల్స్ తరహాలో యూనిఫాం తప్పనిసరి.

ఎక్కడా రాజీపడకుండా, కోట్ల రూపా యలు గుంజుకుంటున్న కార్పొరేట్ స్కూళ్ళకు ధీటుగా ఈ ఉచిత బడిని విపిఆర్ విద్య పేరుతో ప్రారంభిస్తున్నాడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి. చదువంటే ఆయనకి ఇష్టం, బాగా చదువుకునే వాళ్ళంటే ఇంకా ఇష్టం. పేదరికంలో వుంటూ కష్టపడి ఇష్టపడి చదువుకునే వాళ్ళంటే మరీ ఇష్టం. అందుకోసమే ఈ విపిఆర్ విద్యను వారి కోసం ఆయన అంకితం చేయబోతున్నాడు.

జూన్ 18వతేదీ శనివారం మధ్యాహ్నం 2గంటలకు నవ్యాంధ్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ విపిఆర్ విద్యని ప్రారంభించబోతున్నాడు. అంతేకాదు, ఇదే ప్రాంగణంలో పేదవారి అత్యవసర చికిత్సల కోసం విపిఆర్ వైద్యం పేరుతో ఏర్పాటు చేయబడిన ఆసుపత్రి సముదా యాన్ని కూడా ఆయన ప్రారంభించ బోతున్నాడు.

గత 20 సంవత్సరాలుగా తన సేవా కార్యక్రమాలతో నెల్లూరీయుల గుండెల్లో గూడు కట్టుకున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చేస్తున్న ఈ మహత్కార్యానికి నెల్లూరీయులం దరినీ విపిఆర్ ఫౌండేషన్ ఆహ్వానిస్తోంది. సేవా తత్పరతతో ప్రారంభమౌతున్న ఈ ప్రాంగణాన్ని దీవించండంటూ ప్రతి ఒక్కరినీ స్వాగతిస్తున్నాడు ధన్యజీవి, పుణ్యజీవి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి. ఆయనకి 'లాయర్' అభినందనలు.



జూన్ 15వ తేదీ చిన్నారులకు స్కూల్ బ్యాగులు, పుస్తకాలు, యూనిఫాంలు అందజేసిన విపిఆర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి ప్రశాంతి రెడ్డి.

## 'దేశం'లోకి విపిఆర్

నెల్లూరు జిల్లా రాజకీయాలలో సరికొత్త వేగుచుక్క, తన సేవా కార్యక్రమాలతో అందరి మనసుల్లో స్థానం సంపాదించుకున్న సంఘ సేవాభిలాషి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఈ నెల 18వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో తెలుగుదేశంపార్టీలో చేరనున్నాడు.

ఇటీవలే ఆయన వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేయడం తెలిసిందే! ఏప్రిల్ నెలలోనే ఆయన తెలుగుదేశంలో చేరాల్సిన కార్యక్రమం ఉన్నప్పటికీ, అప్పుడు సిఎం పర్యటన వాయిదా పడటంతో వీలు కాలేదు. 18వ తేదీ వేమిరెడ్డితో పాటు పెద్దసంఖ్యలో ఆయన అభిమానులు, అనుచరులు కూడా తెలుగుదేశంపార్టీలో చేరనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, జిల్లాలోని తెలుగుదేశం నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరు కానున్నారు. కనుపర్తిపాడులోని విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే ఈ కార్యక్ర మానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

## క్యాన్సర్ ఆసుపత్రికి లక్ష విరాళం



నెల్లూరు పొదలకూరురోడ్డులోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి క్యాన్సర్ ఆసుపత్రికి నెల్లూరు శాంతినగర్‌కు చెందిన యం.రమణయ్యనాయుడు సోమవారం లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ నెల్లూరుజిల్లా శాఖ ఛైర్మన్ డా॥ ఎ.వి.సుబ్రహ్మణ్యం, వైస్‌ఛైర్మన్ ఎల్.వి.నరసారెడ్డి, కోశాధికారి మోహన్‌లాల్‌జైన్, హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా॥ టి.లక్ష్మి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి మేనేజింగ్ కమిటి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమణయ్యనాయుడు మాట్లాడుతూ క్యాన్సర్ హాస్పిటల్‌లో పేదప్రజలకు అందుతున్న సేవల పట్ల సంతృప్తి చెంది విరాళాన్ని అందజేశానని, ఈ విరాళాన్ని క్యాన్సర్ ఆసుపత్రికి వచ్చే రోగుల భోజన సదుపాయాలకు వినియోగించుకోవాలని కోరారు.

## నెల్లూరులో.. అయ్యవారి బర్త్‌డే వేడుకలు



రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ జన్మదిన వేడుకలు నెల్లూరులోని పలు ప్రాంతాల్లో బుధవారం ఘనంగా జరిగాయి. నగరంలోని టిడిపి కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కేక్‌ను కట్‌చేసి మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బీద రవిచంద్ర, గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, నగర మేయర్ అబ్దుల్ అజీజ్, మాజీమంత్రులు తాళ్ళపాక రమేష్‌రెడ్డి, పరసా రత్నం, నాయకులు కిలారి వెంకటస్వామినాయుడు, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డిలతో పాటు పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు. అదేవిధంగా, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఆవరణలో జరిగిన మంత్రి నారాయణ జన్మదిన వేడుకల్లో డిసిసిబి ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, బ్యాంక్ వైస్ ఛైర్మన్ నల్లపరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, డైరెక్టర్లు బుర్లా వెంకటేశ్వర్లుగౌడ్, శేషారెడ్డి, సిఇఒ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు. చింతారెడ్డి పాళెంలోని నారాయణ ఆసుపత్రిలో జరిగిన వేడుకల్లో మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, వైద్యకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వీరనాగిరెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీరామ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోగులకు పండ్లు, రొట్టెలు, పాలు పంపిణీ చేశారు. గీతామయి వృద్ధాశ్రమంలో నారా లోకేష్ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి నారాయణకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్తూ కేక్ కట్‌చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ చాట్ల నరసింహారావు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు పాముల రమణయ్య, డివిఎస్ గిరి, శింగంశెట్టి మురళి, పాశం వెంకటేష్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సింహపురి సమాచారం

## నేత్రదానం



నెల్లూరు నవాబు పేటకు చెందిన కోల పల్లి సుబ్బరత్నమ్మ(73) ఇటీవల కాలం చేశారు. ఆమె కుటుంబసభ్యుల అంగీకారం మేరకు మోడరన్ ఐ ఆసుపత్రి వారు సుబ్బరత్నమ్మ నేత్రాలను సేకరించి నట్లు లయన్స్‌క్లబ్ ఆఫ్ నెల్లూరు మోటివేటర్ వైపి సుబ్బారావు తెలిపారు.


విజయ లేబొరేటరి

31వ వార్షికోత్సవం (జూన్16, 1986-2016)

సందర్భంగా మా అభివృద్ధికి కారకులైన అందరికి మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు



మా 'విజయ లేబొరేటరి' అనుబంధ సంస్థలు - లభ్యమగు సేవలు

**విజయ లేబొరేటరి :** జూన్ 16, 1985 సం॥లో మన సింహపురి పట్టణం నందు స్థాపించబడిన మొట్టమొదటి పాథాలజి లేబొరేటరి. మేము గడచిన 31 సం॥లలో 5,20,000 మందికి పైగా రోగ నిర్ధారణ పరీక్షలు చేశాము. 51000 పైగా బయాప్సీలు నిర్వహించాము. FNAC, Pap.Smear & Cancer పరీక్షలు చేయబడును.

**థైరోకేర్ (ACC):** ప్రత్యేకమైన & హార్మోనల్ పరీక్షలకు ఆన్‌లైన్ రిపోర్టింగ్.

**ఒ.బిసిటి క్లినిక్ - 2000 A.D. :** అధిక బరువు & లావును శాస్త్రీయ పద్ధతుల ద్వారా (డైట్, ఎక్సర్‌సైజ్ మరియు యోగాథెరపి) తగ్గించబడును.

**ప్లాస్టిక్ సర్జరి & కాస్మటాలజి క్లినిక్ :** లైపోసక్షన్, లైపెక్టమి, రైనోప్లాస్టి, మమ్మోప్లాస్టి, అబ్డోమినో ప్లాస్టి, గైనికోమాస్టియా, హెయిర్ ట్రాన్స్ ప్లాంటేషన్, గ్రహణం, మొట్టి, Trauma & Burns, చేతులకు గాయాలు మొ॥ ఎన్నో చికిత్సలకు ప్రతి నెల మూడవ ఆదివారం సంప్రదించగలరు.

**విజయ హెల్త్ సెంటర్:** షుగరు, బి.పి., కొలస్ట్రాల్, గుండెజబ్బు, స్థూలకాయం, కీళ్ళ నొప్పులు, అసిడిటి, మలబద్ధకం మొ॥ ఎన్నో అధునాతన జబ్బులకు నేచర్‌క్యూర్.

**విజయ చిన్నపిల్లల హాస్పిటల్ :** పురిటి, చిన్నపిల్లలను చూడబడును. వ్యాక్సిన్స్ వేయబడును.

వివరములకు సంప్రదించండి:

డా॥ యం.పెంచలరెడ్డి, M.B.,B.S., M.D., D.C.P., రోగ నిర్ధారణ శాస్త్రవేత్త

ఇందిరాభవన్‌రోడ్డు, నెల్లూరు - 524 001. ఆం.ప్ర., ఇండియా

ఫోన్: 0861-2324405, సెల్: 98665 34908

e-mail: obesityclinic2000@yahoo.co.in Website: obesityclinic2000.com





ఉత్తరక్రియలు

అందరిని ఆప్యాయంగా పలుకరిస్తూ... అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసుకొని, మా అందరినీ దుఃఖ సాగరంలో నింపి తిరిగిరాని లోకాలకు వెళ్ళిన మా ఇంటి దీపం

శ్రీమతి బండి రాజరాజేశ్వరి గారు

తేది. 27.05.2016 శుక్రవారం స్వర్గస్థులైనారు.

వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

బండి శ్రీనివాసులురెడ్డి

నెల్లూరుజిల్లా పెట్రోల్ బంక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్

మరియు పెనుశిల డ్రైవింగ్ స్కూల్ అధినేత

మరియు కుటుంబ సభ్యులు

పెద్దకర్మ: తేది. 22.06.2016 బుధవారం నెల్లూరు, దర్గామిట్టలోని కస్తూర్బా కళాక్షేత్రం ఎదురుగాగల పెనుశిల డ్రైవింగ్ స్కూల్‌లోని మా స్వగృహము నందు జరుగును. బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

# సమస్యలపై స్పందించిన జడ్పీ



ఈ నెల 16వ తేదీన నెల్లూరుజిల్లా ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జడ్పీ సమావేశమందిరంలో జిల్లా పరిషత్ ఛైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్సీలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వితపు బాలసుబ్రహ్మణ్యం, బీద రవిచంద్ర, వాకాటి నారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పాశం సునీల్‌కుమార్, రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, కిలివేటి సంజీవయ్య, కాకాణి గోవర్ధన్‌రెడ్డి తదితరుల హాజరై పలు సమస్యలపై తమ వాదనను వినిపించారు. జడ్పీ ఛైర్మెన్ రాఘవేంద్రరెడ్డి పదవ తరగతి తర్వాత ఇంటర్మీడియట్ చేరడానికి తగినన్ని కళాశాలలు లేవని, పేదలకు ప్రైవేట్ కళాశాలలు అందుబాటులో లేవని తన వాదనను వినిపించగా, సభ్యులు దీనికి మద్దతు పలికారు. అలాగే పింఛన్లు, నీరు–చెట్టు, పరిశ్రమలు, ఉదయ గిరి ప్రాంతంలో భూకంపం, ధాన్యం కొనుగోలు, మరుగుదొడ్లు, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం వంటి అంశాలపై సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ యం.జానకి, జడ్పీ సిఇఓ రామిరెడ్డి, జడ్పీ వైస్‌ఛైర్మెన్ పి.శిరీషా, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## 19న కళాంజలి సినీ పాటల పోటీలు

ప్రపంచ సంగీత దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాంజలి సాంస్కృతిక సంస్థ ఈ నెల 19వ తేదీ ఆదివారం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు నెల్లూరు టౌన్‌హాలులో సినిమా పాటలు, అన్నమాచార్య కీర్తనలు, కీబోర్డు పోటీలను నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు కళాంజలి అనంత్ తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు 8331924924, 9440206839 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## సర్కార్ చదువంటే...

# ఈ స్కూల్లోలాగా ఉండాలి!




*ఈరోజు సర్కార్ బళ్లు ఎంత అధ్వాన్న స్థితిలో ఉన్నాయో చూస్తూనే వున్నాం. ఒక్కో స్కూల్‌ను చూస్తుంటే అయ్యవార్లకు జీతాలు దండగనిపిస్తుంది. 20 నుండి 60వేల వరకు జీతాలు తీసుకుంటున్న టీచర్లుంటున్న సర్కార్ స్కూళ్లలో పిల్లలు ఉండడం లేదు. ఇక్కడంతా బి.ఇడి పూర్తయిన టీచర్లే. అనుభవజ్ఞులే. కాని ఏం లాభం. విద్యార్థులు లేకుండా చదువులను గోడలకు చెట్లకు చెప్పుకోవాల్నా? మరి 5వేల నుండి 10వేల లోపు జీతాలు తీసుకుంటూ బి.ఇడి కూడా దాటని టీచర్లుంటున్న ప్రైవేట్ స్కూళ్లలో మాత్రం విద్యార్థులు మందలు మందలుగా ఉంటున్నారు. తేడా ఏంటంటే అక్కడ ప్రభుత్వ యాజమాన్యం, ఇక్కడ ప్రైవేట్ యాజమాన్యం.*

ప్రభుత్వ చదువులు చట్టబండలవుతూ, సర్కార్ స్కూళ్లలో విద్యార్థులు కరువవుతున్న నేటికాలంలో కూడా నెల్లూరులోని ఓ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో సీట్లకు డిమాండ్ పెరగడం ఆశ్చర్యం గొలిపే విషయమే! నెల్లూరు, బి.వి.నగర్‌లోని కురుగంటి నాగిరెడ్డి నగరపాలక ఉన్నత పాఠశాలలో పరిస్థితి ఇది. నగరంలోనే ఈ పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు వుంది. ప్రైవేట్ విద్యా సంస్థలకు ఏ మాత్రం తీసిపోని విధంగా ఉపాధ్యాయులు ఇక్కడ విద్యాబోధన చేస్తుంటారు. అంతేకాదు పరీక్షలలో మంచి ఫలితాలను కూడా సాధిస్తుంటారు. ఈ ఏడాది పదో తరగతి ఫలితాలలో ఈ స్కూలు విద్యార్థి ఒకరు పదికి పది పాయింట్లు సాధించడమే కాదు, ఎక్కువ శాతం మంది విద్యార్థులు 9కిపైగా పాయింట్లు సాధించడం విశేషం. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఐఏఎస్, ఐఆర్‌టిఏస్ వంటి ఉన్నత స్థానాలను కూడా సాధించి వున్నారు. ఇక వివిధ వృత్తులలో రాణిస్తున్న వారికైతే కొదవే లేదు. ఈ పాఠశాల సాధిస్తున్న మంచి ఫలితాలు, స్కూల్ వాతావరణం చూసి ఉన్నత, మధ్య తరగతి కుటుంబాల వాళ్లు కూడా తమ పిల్లలను ఇక్కడ చేర్చడానికి ఉత్సాహం చూపించారు. కాబట్టే ప్రతి ఏటా ఈ స్కూల్‌లో 1400మందికి తక్కువ కాకుండా విద్యార్థులుంటున్నారు. ఈ ఏడాది అయితే 7 నుండి 10వ తరగతి వరకు సీట్లు ఖాళీయే లేవు. సీట్ల కోసం పెద్దఎత్తున దరఖాస్తులు రావడంతో 'సీట్లు లేవు' అంటూ ప్రధానోపాధ్యా యులు ఇక్కడ ఫ్లెక్సీని ఏర్పాటు చేయాల్సి వచ్చింది.

ప్రభుత్వ విద్యను బ్రతికించుకోవాలంటే ఇలాంటి స్కూళ్లను లోకానికి చూపాలి. ఆధునిక విద్యకు దీనిని కేరాఫ్ అడ్రస్‌గా మార్చాలి. ప్రతి సర్కార్ బడిని ఈ స్కూల్ మాదిరిగా చేస్తే పేద, మధ్యతరగతి కుటుంబాల వారికి లక్షల రూపాయలు మిగిల్చిన వాళ్లవుతారు.



## 'ప్రభా'తం

**ఒ**క్క గొంతును నొక్కాలని చూస్తే వంద గొంతుకలు లేస్తాయి... ఒక్క మైక్‌ను ఆఫ్ చేయాలని చూస్తే వంద మైకులు గోల చేస్తాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలో నియంతృత్వ విధానకర్తలు ఈ లాజిక్‌ను ఎందుకో మిస్సవుతున్నారు.

మనది ప్రజాస్వామ్య దేశం. ఇక్కడ అతి ప్రజాస్వామ్యముంటుంది. క్రమశిక్షణ లేని రాజ్యవ్యవస్థ, రాజకీయ వ్యవస్థలుంటాయి. అదే సమయంలో అదే ప్రజాస్వామ్య ముసుగులో అధికార నియంతృత్వ ధోరణులు అమలువుతుంటాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ప్రజాస్వామ్యం ముసుగులోనే నియంతృత్వం రాజ్యమేలుతున్నట్లుగా వుంది. భారతదేశంలో ఒక్క ఎమర్జెన్సీ కాలంలో మాత్రమే మీడియా గొంతును నొక్కే ప్రయత్నం జరిగింది. ఆరోజుల్లో మీడియా ఇంత అభివృద్ధి చెందలేదు. ఇన్ని టీవీలు, ఇన్ని న్యూస్‌ఛానెళ్లు, ఇన్నేసి పత్రికలు లేవు. కాని ఆరోజు చేసిన దుర్మార్గానికే ఆనాటి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. మీడియా గొంతు నొక్కడమంటే సమాజంలో తలెత్తుతున్న విభిన్న వాదనలను ప్రజలకు చేరకుండా అడ్డుకోవడమే!

ముఖ్యంగా ఆయా రాష్ట్రాలలో ప్రభుత్వాలను ఏలుతున్న ప్రాంతీయపార్టీలు అప్పుడప్పుడు నియంతృత్వ బాటను పడుతుండడం పరిపాటయ్యింది. ఇలాంటి పెడదోవనే ఇప్పుడు రాష్ట్రంలోని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కూడా పట్టింది. కాపు రిజర్వేషన్లపై కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం చేస్తున్న నిరసనదీక్ష, ఉద్యమాలకు విస్తృత స్థాయి ప్రచారం కల్పించడం వల్లనైతేనేమీ, ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం, అవినీతి ఆరోపణలకు విస్తృత ప్రచారం కల్పించడం వల్లనైతేనేమీ ప్రతిపక్ష నేత వై.యస్. జగన్మోహన్‌రెడ్డికి చెందిన 'సాక్షి' ఛానెల్‌పై సీఎం చంద్రబాబు కసి పెంచుకున్నాడు. 'సాక్షి' ఛానెల్‌లో ప్రభుత్వ వ్యతిరేక వార్తలు రాకుండా ప్రభుత్వ అనుకూల వార్తలను చూడగలమా? చంద్రబాబు పథకాలను, పబ్లిసిటీ స్టంట్‌లను వాళ్ల అహో... ఒహో అంటూ ఆకాశానికెత్తగలరా? కాబట్టి 'సాక్షి'లో ప్రభుత్వ వ్యతిరేక వార్తలే వుంటాయి.

ఈ రాష్ట్రంలో ఎక్కువ టీవీ ఛానెల్స్ అధికారపార్టీ కొంగుచాటు బిడ్డలే! మూడు ఛానెల్స్‌కైతే మొదటి నుండి పచ్చముద్ర వుంది. ఇక తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక తటస్థంగా వున్న పలు న్యూస్‌ఛానెల్స్ కూడా తమ ప్రయోజనాల కోసం ప్రభుత్వం వైపే మొగ్గు చూపుతున్నాయి. ఈరోజు రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేకవార్తలను గాని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే కథనాలను కాని చూడాలంటే 'సాక్షి'తో పాటు ఇంకొక రెండు, మూడు ఛానెల్స్‌లో మాత్రమే చూడగలం. అయితే మిగతా ఛానెల్స్ జోలికి పోయే సాహసం చంద్రబాబు చేయలేడు. ఎందుకంటే అవి చంద్రబాబుతో పాటు జగన్‌కు సమ దూరంగానే ఉంటాయి. ఒక్క సాక్షి మాత్రమే ప్రతిపక్షానికి అనుకూలంగా, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉంటుంది. అందుకే చంద్రబాబు పట్టుబట్టి ఎంఎస్‌ఓల మీద ఒత్తిడి తెచ్చి అన్ని జిల్లాల్లోనూ 'సాక్షి' ఛానెల్ ప్రసారాలను నిలిపివేయించాడు. ముఖ్యంగా ముద్రగడ ఆందోళన సబ్జెక్ట్‌ను పెద్దది కాకుండా చేయాలని, తన పార్టీకి డామేజ్ కాకుండా చూడాలని చంద్రబాబు ఈ పని చేయించాడు. ముద్రగడ సబ్జెక్ట్ మిగతా ఛానెల్స్‌లో అంత బాగా పాపులర్ కాలేదు. ఎందుకంటే అవన్నీ పచ్చ మీడియా సంస్థలే! సాక్షి టీవీని ఆపినంత మాత్రాన ముద్రగడ దీక్ష విషయంలో తెలుగుదేశం పార్టీకి జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ముద్రగడను, ఆయన కుటుంబసభ్యులను పోలీసులు అరెస్ట్ చేయడం, ముద్రగడ పురుగుల మందు డబ్బా పట్టుకుని తాగి చస్తానని బెదిరించడం వంటి సంఘటనలన్నీ కూడా వారి కులం ప్రజలలోకి వెళ్లిపోయాయి. చంద్రబాబు ఇప్పటికిప్పుడు కాపులకు రిజర్వేషన్లు ప్రకటించినా కూడా, ప్రభుత్వం పట్ల వాళ్లల్లో వున్న వ్యతిరేకతను తొలగించే అవకాశం లేదు. ప్రభుత్వానికి ఓ పక్క ఈ విధంగా నష్టం జరిగిపోయింది. ఇంకో పక్క 'సాక్షి' ప్రసారాలను నిలిపి వేయించినందుకు ఆ పాపం కూడా మూటగట్టుకున్నాడు. అదీగాక ఏ ప్రయోజనాలను ఆశించి 'సాక్షి'ని ఆపు చేయించాడో, చంద్రబాబుకు ఆ ప్రయోజనాలు కలుగకపోగా మరికొంత నష్టం జరిగింది. 'సాక్షి' టీవీ అంతకు ముందు ఓ పార్టీకి సంబంధించిన ఛానెల్ మాత్రమే! కాబట్టి దీని రేటింగ్ అంతంత మాత్రంగానే ఉండేది. అయితే 'సాక్షి' రేటింగ్‌ను పెంచిన ఘనత మాత్రం చంద్రబాబునాయుడు, ఆయన కొడుకు లోకేష్‌లదే! ఎన్‌టివిలో లైవ్‌షో ద్వారా పాపులర్ అయిన కొమ్మినేని శ్రీనివాసరావును లోకేష్ పట్టుబట్టి, ఆ ఛానెల్ యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి తప్పించారు. దాంతో కేఎస్ఆర్ 'సాక్షి'లోకి వెళ్లిపోయాడు. కేఎస్ఆర్ లైవ్‌షోల వల్ల 'ఎన్‌టివి' రేటింగ్ తగ్గి ఒక్కసారిగా 'సాక్షి' రేటింగ్ పెరిగింది. ఇప్పుడు ప్రభుత్వం తీసుకున్న 'సాక్షి' ప్రసారాల నిలిపివేత చర్యల మూలంగా ఆ ఛానెల్ పట్ల ఆదరణ మరింత పెరిగింది. ఇదంతా చంద్రబాబు పుణ్యమే! ఇటీవల తెలంగాణలోనూ ఈ విష సంస్కృతి చోటుచేసుకోవడం చూసాం. టీవీ9, ఏబిఎన్ ఛానెల్స్‌ను కేసీఆర్ ఆపివేయించడం తెలిసిందే! ఆరోజు కేసీఆర్ చర్యను పత్రికాస్వేచ్ఛకు సంకెళ్లుగా అభివర్ణించిన తెలుగుదేశం, మరి ఈరోజు 'సాక్షి'పై ఎలా నిషేధం విధిస్తుంది.

మీడియా స్వచ్ఛంగా ఉందని చెప్పలేం! ఈరోజు మీడియా అంతా కూడా రాజకీయ, వ్యాపార వ్యవస్థల చేతుల్లోనే వుంది. అయితే మనకు సరిపడని వార్తలు వచ్చినప్పుడు ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడాలేగాని నియంతృత్వ విధానాలతో అడ్డుకోవడం సరికాదు. చంద్రబాబు అనుసరించిన పాలసీనే గతంలో దివంగత నేత వై.యస్.రాజశేఖరరెడ్డి అనుసరించి వుంటే ఏపిలో పచ్చ మీడియా సంస్థలన్నీ కూడా దుకాణాలు బంద్ చేసుకునేవి. 2004 నుండి 2009 దాకా రాష్ట్రంలో ఈనాడు, ఈటీవీ, ఆంధ్రజ్యోతి, ఏబిఎన్‌లు ప్రభుత్వ వ్యతిరేక ధోరణితోనే సాగాయి. ఆనాడు సీఎంగా వున్న వై.యస్.రాజశేఖరరెడ్డిని లక్ష్యంగా చేసుకుని ఎన్నో కథనాలను వ్రాసాయి. వై.యస్. ఆ పత్రికలను ఆపాలని, ఆ ఛానెల్స్‌ను ఆపాలని ప్రయత్నించలేదు. పత్రికల రాతలకు తన చేతి వ్రాతతోనే సమాధానమిచ్చాడు. ఆ పత్రికా యాజమాన్యానికి సంబంధించిన వ్యాపార సంస్థలపై ఆయన చట్టబద్ధమైన పోరాటం చేసాడేగాని, వాళ్ల టీవీ ఛానెల్స్‌ను బలవంతంగా మూయించలేదు. ఏపిలో ఎప్పుడూ లేని విష సంస్కృతికి చంద్రబాబు తెరతీసాడు. రేపు వచ్చేవాళ్లు కూడా ఇదే సంస్కృతిని కొనసాగిస్తే రాజకీయ నాయకులు మాదిరిగానే టీవీ ఛానెల్స్ యాజమాన్యాలు కూడా ప్రభుత్వాలు మారినప్పుడల్లా తమ జెండాలు, ఎజెండాలను మార్చుకోవాల్సి వస్తుంది.

### స్వేచ్ఛకు సంకెళ్లా...?

ఈ రాష్ట్రంలో ఎక్కువ టీవీ ఛానెల్స్ అధికార పార్టీ కొంగుచాటు బిడ్డలే! మూడు ఛానెల్స్‌కైతే మొదటి నుండి పచ్చముద్ర వుంది. ఇక తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చాక తటస్థంగా వున్న పలు న్యూస్‌ఛానెల్స్ కూడా తమ ప్రయోజనాల కోసం ప్రభుత్వం వైపే మొగ్గు చూపుతున్నాయి. ఈరోజు రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే కథనాలను చూడాలంటే 'సాక్షి'తో పాటు ఇంకొన్ని ఛానెల్స్‌లో మాత్రమే చూడగలం. 'సాక్షి' టీవీని ఆపడం ద్వారా తన ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణలను అడ్డుకునే మూర్ఖ ప్రయత్నం చేశాడు చంద్రబాబు.

## ఉన్మాదులను... కఠినంగా శిక్షించాలి




అమెరికాలో 'గేలు' క్లబ్‌లో వుండగా ఉన్మాదంగా 50మందిని కాల్చి చంపిన ఉన్మాదులకు ఉరిశిక్ష వేయాలని నెల్లూరుజిల్లా హిజ్రాల సంఘం అధ్యక్షురాలు ఆర్.అలేఖ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నెల్లూరు గాంధీబొమ్మ నుండి విఆర్‌సి సెంటర్ వరకు నినాదాలతో కూడిన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అలేఖ్య మాట్లాడుతూ గేలను కాల్చిచంపడం సమాజ వ్యతిరేక చర్య అని, ఇలాంటి ఉన్మాద, విద్రోహ శక్తులను కఠినంగా శిక్షించాలని కోరారు.

చైతన్యజ్యోతి సంస్థ అధ్యక్షులు ఐ.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ప్రపంచంలో ప్రతి ఒక్కరికి జీవించే హక్కు వుందని, ఇష్టపడి స్వలింగ సంపర్కం చేసుకుంటే నేరం కాదని ఢిల్లీ హైకోర్టు చెప్పిందన్నారు. భారతదేశంలో హిజ్రాలకు ఎంఎస్‌ఎంలకు రక్షణ, హక్కులు కల్పించాలని, అమెరికాలో మరణించిన గేలకు జోహార్లు తెలిపారు. పాపం వీళ్ళకు తెలియని విషయం ఏంటంటే నిందితుడిని పోలీసులు అక్కడే కాల్చి చంపారు. ఇక ఉరితీసే ఛాన్సేది?

## ఆకట్టుకున్న ములుకుట్ల ప్రవచనాలు



నెల్లూరు బాలాజీనగర్‌లో బ్రాహ్మణసేవా సంఘం ఆధ్వర్యంలో ఇటీవల తెనాలికి చెందిన డా॥ ములుకుట్ల బ్రహ్మానందశాస్త్రి 'హనుమద్వైభవం'పై ఉపన్యసించిన ఆధ్యాత్మిక ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. భారతీయ ఇతిహాసాలలో రామాయణ సుందరకాండ, భగవద్గీత ఉపనిషత్ స్థానాలను ఆక్రమించిందని ప్రవచించారు. ఈ కార్యక్రమంలో సంఘటన అధ్యక్ష, కార్యదర్శులు శనగవరపు సత్యనారాయణమూర్తి, మామిళ్ళపల్లి కాంతారావు, స్వయంపాకుల శ్రీనివాసరావు, వంకా శ్రీహరిప్రసాద్ పాల్గొన్నారు.

## ఇండియన్ నేవీలో ఉద్యోగాలు

భారత నావికదళంలో ఫిబ్రవరి 2017 సంవత్సరంలో ప్రారంభమయ్యే 141బ్యాచ్‌కి నావికా అప్రెంటిస్(ఆర్టిఫిషియల్ అప్రెంటిస్)గా రిజిష్టర్ చేసుకోవడానికి అవివాహితులైన(మగ) భారతీయ పౌరుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సోమవారం సెట్నల్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు 10+2 సమానమైన విద్యార్హతలతో 60శాతం ఆపై మార్కులు కలిగియుండి మాథ్స్, ఫిజిక్స్ సబ్జెక్టులతో పాటు అదనంగా కెమిస్ట్రీ, బయోలజీ, కంప్యూటర్ సైన్స్‌లలో ఏదో ఒక సబ్జెక్ట్ కలిగి వుండాలన్నారు. అభ్యర్థుల వయస్సు ఫిబ్రవరి 1, 1997, 31 జనవరి 2000 మధ్య జన్మించిన వారై ఉండాలన్నారు. అభ్యర్థులకు వ్రాత పరీక్ష హిందీ, ఇంగ్లీషులో ఆబ్జెక్టివ్ టైపులో ఉంటుందన్నారు. అభ్యర్థుల ఎంపిక వ్రాత పరీక్షలో చూపిన ప్రతిభ, ఫిజికల్ ఫిట్‌నెస్, మెడికల్ ఎగ్జామినేషన్‌లో పొందిన సామర్థ్యంను బట్టి ఉంటుందన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఈ నెల 19వ తేదీలోగా నమోదు చేసుకోవాలన్నారు.

## రాష్ట్రంలో నియంతృత్వం

ప్రభుత్వ వ్యతిరేక వార్తలను ప్రసారం చేస్తున్నారన్న కోపంతో 'సాక్షి' టీవీ ప్రసారాలను నిలిపివేయడం చంద్రబాబు నిరంకుశ వైఖరికి పరాకాష్ట. తప్పుడు వార్తా కథనాలను ప్రసారం చేస్తే న్యాయపరమైన చర్యలు తీసుకోవచ్చు. మొన్న తెలంగాణలో రెండు టీవీ ఛానెల్స్‌ను కేసీఆర్ ప్రభుత్వం ఆపేస్తే తెలుగుదేశం నాయకులు పత్రికా స్వామ్యంపై గొడ్డలి వేటంటూ విమర్శలు చేశారు. మరి ఈరోజు ఏపిలో చంద్రబాబు చేసినదాన్ని ఏమంటారు. వై.యస్. సీఎంగా వున్నప్పుడు తనకు వ్యతిరేకంగా వ్యవహరించిన ఈ టీవీ, ఏబిఎన్‌లను మూసేయించి వుంటే ఈరోజు ఆ రెండూ వుండేవి కావు. ఈనాడు యాజమాన్యం మీద వై.యస్. చట్టపరంగానే పోరాడాడు. ఇలా కక్షపూరితంగా వ్యవహరించ లేదు. ఈరోజు చంద్రబాబు ఈ సంస్కృతికి తెర వేశాడు. రేపు జగనో, ఇంకొకరో వచ్చి తమకు గిట్టని ఛానెల్స్‌పై నిషేధం విధిస్తే... ఇక న్యూస్ ఛానెల్స్ అనేవి వుండవు.

**జి.ఎస్.రావు, నెల్లూరు.**

## కుల పోరాటాలు మానండి

కులాలు, మతాల పేరుతో ఇప్పటివరకు దేశాన్ని చేసిన నాశనం చాలు. కులాల ముసుగులో ప్రతిభను, అర్హులైన పేదలను అణగదొక్కుతున్నారు. కులాల కోసం పోరాడడం ఆపి ఆ శక్తినేదో దేశం కోసం ఉపయోగించండి. కుల అంతరాలు తొలగిపోవాలని దేశవ్యాప్తంగా ఒక చైతన్యం తీసుకురండి. కుల సంఘాలను రద్దు చేయాలని ఉద్యమించండి. 21వ శతాబ్దంలో కూడా మనం కులాల కోసం పోరాడుతున్నామంటే ఆధునిక యుగం వైపు పోతున్నట్లా? ఆదిమానవుడి కాలం వైపుకు అడుగులు వేస్తున్నట్లా?

**పి.శ్రీకృష్ణ, కావలి.**




## నీరస దీక్షలు

తెలుగు రాష్ట్రాలకు రెండు సంవత్సరాలు గడిచాయి. తెలంగాణ ప్రభుత్వం మాత్రం రాష్ట్రావతరణ దినోత్సవాన్ని జూన్ 2వ తేదీన ఘనంగా జరుపుకుంది. మన రాష్ట్ర అవతరణ దినోత్సవాలకు 3 తేదీలున్నాయి. మనమూ జూన్ 2న జరుపుకోవాల్సిందే! దీనిని చంద్రబాబు నవ నిర్మాణదీక్ష అంటూ మెస్మరిజం చేశాడు. రాష్ట్రాన్ని కసిగా అభివృద్ధి చేస్తాడట. ఇదేమన్నా కసిగా పలావు అన్నం తినడమా? అసలు ఈ టైంలో దీక్షలు చేయడమేమిటి? సాధ్యాసాధ్యాలను ఆలోచించుకుని పరిపాలన చేస్తే మంచిది.

**వాస్తు రామచంద్ర, నెల్లూరు.**

# కన్నెర్రజేస్తున్న కలెక్టరమ్మ



**• వరుస చర్యలతో అధికారుల్లో దడ**

*ప్రభుత్వ శాఖల్లో ఉదాసీనత, అధికారుల అలసత్వంపై కలెక్టర్ శ్రీమతి యం.జానకి కన్నెర్ర జేస్తున్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులు, ఉద్యోగులపై సత్వరచర్యలకు పూనుకుంటూ అధికారుల్లో వణుకుపుట్టిస్తున్నారు. సస్పెండ్‌లు, సరెండర్‌లతో దడ పుట్టిస్తున్నారు.*

ఇటీవల ఓ టీచర్ కేసుకు సంబంధించిన సంఘటనలో డిఇఓ ఆంజనేయులును, అసిస్టెంట్ డైరెక్టర్ టి.విజయలను ప్రభుత్వానికి సరెండర్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడం అధికారుల్లో గుబులు పుట్టిస్తోంది. ప్రభుత్వస్థాయిలో జరిగే అవకతవకల విషయంలో ఇతర శాఖల అధికారుల మీద చర్యలకు ఉన్నత పాలనాధికారి తటపటాయిస్తుంటారు. నాకెందుకొచ్చిన పీడలే అని తమ పని తాము చేసుకుపోతుంటారు. కాని జానకి అలా కాదు. అన్ని ప్రభుత్వ శాఖలను గాడిలో పెట్టే దిశగా ఏ శాఖలో ఏ అధికారిపై ఆరోపణలు వచ్చినా వెంటనే చర్యలకు ఉపక్రమిస్తున్నారు. ఇటీవలకాలంలో ఆరోపణలు ఎదుర్కొన్న నాయుడుపేట ఆర్‌సిఓ బాబయ్యను ప్రభుత్వానికి సరెండర్ చేస్తూ ఆమె ఆదేశాలు జారీచేశారు. తన శాఖలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగినిని వేధింపులకు గురిచేస్తున్నాడన్న ఆరోపణలు ఋజువు కావడంతో భూసార పరీక్ష కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ గయాజ్‌ను ప్రభుత్వానికి సరెండర్ చేశారు. అలాగే మెప్మా పీడీగా వున్న సోమయ్య డిప్యూటేషన్ మీద ఏళ్ల తరబడి ఇక్కడే వుంటూ మాతృశాఖకు వెళ్లకపోవడం, ఆయన తీరు పట్ల తీవ్రమైన నిరసన వ్యక్తం కావడంతో విచారణ జరిపించిన కలెక్టర్ ఆయనను ప్రభుత్వానికి సరెండర్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇరిగేషన్ శాఖలో జరిగిన అక్రమాలకు సంబంధించి ఎస్‌ఇ రెడ్డయ్యను, గత ఏడాది జిల్లాలో విషజ్వరాలు ప్రబలినప్పుడు, వీటిపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో విఫలమైన జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి వెంకట లక్ష్మిని ప్రభుత్వానికి సరెండర్ చేశారు.

దాదాపు ఒకటిన్నర ఏడాదిలోనే ఆమె ఏడు మంది వివిధశాఖల అధికారులను ప్రభుత్వానికి సరెండర్ చేయడం సంచలన నిర్ణయమే. అంతేగాక కోరుకున్న పోస్టింగ్‌లు రాలేదని దీర్ఘకాలంగా సెలవులో వున్న వివిధ శాఖల సిబ్బందిపై కూడా ఆమె దృష్టి సారిస్తున్నారు. లాంగ్‌లీవ్‌లో వున్న వారినందరినీ మెడికల్ బోర్డుకు పంపించి వైద్య పరీక్షలు చేయించి, అనారోగ్యంతో ఉన్నవారిని వదిలేసి, కావాలని లాంగ్ లీవ్ పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నారు. మొత్తానికి కలెక్టర్ చర్యలతో అన్ని శాఖల్లోనూ ప్రకంపనలు మొదలయ్యాయి.

# అలర్టయిన ఆదాల



నెల్లూరు గ్రామీణ నియోజకవర్గానికి మంత్రి పి.నారాయణను ఇన్‌ఛార్జ్‌గా నియమించనున్నారన్న వార్తల నేపథ్యంలో అక్కడ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి పూర్తిగా అలర్ట్ అయ్యాడు. రూరల్‌పై తన ముద్ర వేసుకునే ప్రయత్నాలు గట్టిగానే చేస్తున్నాడు. ఇటీవల గ్రామీణ నియోజకవర్గంలో చేస్తున్న విస్తృత పర్యటనలు కూడా రూరల్ తన చేజారిపోకుండా ఉండడం కోసమేనని తెలుస్తోంది.

2014 ఎన్నికల్లో నెల్లూరు పార్లమెంటు నుండి ఆదాల ఓడిపోవడం తెలిసిందే! తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఓడిపోయిన అభ్యర్థులను ఆయా నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జ్‌లుగా నియమించారు. అలాగే ఆదాలను కూడా నెల్లూరు లోక్‌సభ ఇన్‌ఛార్జ్‌ను చేశారు. అయితే ఎందుకూ కొరగాని పదవి. ప్రతి అసెంబ్లీకి అధికారపార్టీ ఎమ్మెల్యే లేదంటే అధికార పార్టీ నాయకుడు ఇన్‌ఛార్జ్‌గానో వుంటే లోక్‌సభ ఇన్‌ఛార్జ్ పీకేపనేమీ ఉండదు. అందుకని 2014 ఎన్నికలలో నెల్లూరురూరల్ సీటు బీజేపీకి వదిలేసి ఉన్నారు కాబట్టి అక్కడ ఆదాల ప్రభాకర్‌రెడ్డిని ఇన్‌ఛార్జ్‌గా పెట్టారు. జిల్లాలో వున్న 10 అసెంబ్లీలలో నెల్లూరు రూరల్ చాలా కీలకమైంది. ఎక్కువ ఇసుకరీచ్‌లు ఉండేది ఈ నియోజకవర్గ పరిధిలోనే! ఇసుక రీచ్‌ల టెండర్లు జరిగి వుంటే ఆదాల పాత్ర ఇక్కడ చాలా కీలకంగా ఉండేది.

అదీగాక రాబోయే ఎన్నికల పరిస్థితి ఎలా వుంటుందో చెప్పలేం. ఆరోజు ఆదాల పార్లమెంటుకు పోతాడో లేక నెల్లూరు రూరల్‌కే ఉంటాడో... అదీ ఇదీ కాకుంటే పార్టీనే మారాల్సి వస్తుందో ఎవరూ వూహించలేరు. కాని ఒక అసెంబ్లీకి ఇన్‌ఛార్జ్‌గా ఉండడమంటే ఆ సీటుపై కర్చీఫ్ వేసి పెట్టుకున్నట్లే లెఖ్ఖ!

రెండేళ్ల నుండి నెల్లూరురూరల్‌ను కనిపెట్టుకుని వుంటే, ఒక్కసారిగా నారాయణ పేరు తెరమీదకు రావడం ఆదాలకు మింగుడుపడలేదు. అందుకే తనదైన శైలిలో చంద్రబాబుకు నిరసన తెలిపి, నెల్లూరురూరల్ ఇన్‌ఛార్జ్ బాధ్యతలు తన చేజారకుండా చూసుకున్నాడు. మరోమారు అధిష్టానం ఇలాంటి ఆలోచన చేయకుండా ఉండేందుకు ఆదాల స్పీడయ్యాడు. రూరల్ నియోజకవర్గ పరిధిలో కార్యక్రమాల పేరిట చురుగ్గా తిరుగుతున్నాడు.

# ఆదర్శప్రాయుడు.. మన శేషన్న

**- డా॥ జెట్టి శేషారెడ్డి విజ్ఞానకేంద్రం ప్రారంభోత్సవంలో వక్తల ప్రశంస**



రాష్ట్రంలో ఎంతో ప్రఖ్యాతిపొందిన నెల్లూరులోని రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల ఆసుపత్రి నిర్వాహకునిగా, వేలాదిమంది రోగులకు విశేషమైన సేవలందించిన దివంగత డాక్టర్ జెట్టి శేషారెడ్డి సేవలు చిరస్మరణీయమని వక్తలు కొనియాడారు. నెల్లూరులోని అపోలో ఆసుపత్రి ఎదురుగా పెద్ద ఎత్తున ఏర్పాటుచేసిన డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞానకేంద్రాన్ని ఆదివారం రాష్ట్ర మునిసిపల్ మంత్రి పి.నారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరుకు చెందిన అనేకమంది నాయకులు, ప్రముఖులతో పాటు హిందూ పత్రిక పూర్వ సంపాదకులు ఎన్.రామ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, 20పడకలున్న రామచంద్రారెడ్డి ఆసుపత్రిని 250 పడకలున్న ఆసుపత్రిగా తీర్చిదిద్దిన ఘనత డాక్టర్ జెట్టి శేషారెడ్డిదేనని ప్రశంసించారు. శేషారెడ్డి రోగులకు ఎంతో ఆప్యాయంగా వైద్య సేవలు అందించేవారని ఆయన కొనియాడారు. హిందూ మాజీ సంపాదకులు ఎన్.రామ్ మాట్లాడుతూ, హైదరాబాద్‌లో వున్న సుందరయ్య విజ్ఞాన కేంద్రానికి ధీటుగా ఇక్కడి జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం కూడా పేరు గడించాలని ఆకాంక్షించారు. నెల్లూరు ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి మాట్లాడుతూ, కార్పొరేట్ ఆసుపత్రులు లేని నాటి రోజుల్లో రామచంద్రారెడ్డి ఆసుపత్రి రోగులకు అత్యుత్తమ సేవలందించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు, జడ్పీ ఛైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, ఎమ్మెల్సీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్య, నగర మేయర్ అబ్దుల్ అజీజ్ పాల్గొని డాక్టర్ జెట్టి శేషారెడ్డి ఘనతను కొనియాడారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్ర రాజగోపాల్ అధ్యక్షత వహించారు. తొలుత, డాక్టర్ జెట్టి శేషారెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు అనిల్ కుమార్‌యాదవ్, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కిలివేటి సంజీవయ్య, ఎమ్మెల్సీ యండ్లవల్లి శ్రీనివాసులురెడ్డి, గేయానంద్, మాజీమంత్రి ఆదాల ప్రభాకరరెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుందరరామిరెడ్డి, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, డిప్యూటి మేయర్ ముక్కాల ద్వారకానాథ్, నాయకులు చాట్ల నరసింహారావు, ఆనం జయకుమార్‌రెడ్డి, సిపిఎం సీనియర్ నాయకుడు జక్కా వెంకయ్య, రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ పి.అజయ్‌కుమార్, ట్రస్ట్ కన్వీనర్ ఎంవి చలపతి, సిపిఎం నాయకుడు మాదాల వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యదర్శి పార్థసారధి, డాక్టర్ జెట్టి శేషారెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# పార్కుల అభివృద్ధితో పచ్చదనం

**- ఎమ్మెల్యే కోటంరెడ్డి**




ప్రజల సహకారంతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 4పార్కులు అభివృద్ధి చేసి, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ప్రజలకు అందించామని, 5వ పార్కు క్రింద 27వ డివిజన్‌లోని విక్రమ్‌నగర్ పార్కుని ఎ.పి.ఐ.ఐ.సి సహకారంతో స్థానిక ప్రజల భాగస్వామ్యంతో స్థానిక కార్పొరేటర్‌తో కలిసి అభివృద్ధి చేస్తానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి చెప్పాడు. ఆధునీకరణలో భాగంగా పార్కుల అభివృద్ధి, పచ్చదనం ప్రజలకి ఎంతో అవసరమని, ప్రజల సహకారం ఉంటేనే పచ్చదనం, పరిశుభ్రత సాధ్యమవుతుందని, అన్నీ కాలనీలలో రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలు అభివృద్ధి కమిటీలు ఏర్పాటు చేసుకొని ముందుకు సాగితే నిజమైన అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ఇప్పటివరకు తాను ప్రజలకు అందించిన 4పార్కుల నిర్వహణ బాధ్యతని స్థానిక ప్రజలు ఉత్సాహంగా నిర్వహించుకుంటున్నారని, అదే తనకు మరింత స్ఫూర్తినిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక కార్పొరేటర్ మల్లిబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, 27వ డివిజన్ వైయస్సార్సీపీ ఇన్‌ఛార్జ్ బూడిద పురుషోత్తంయాదవ్, నరసింహయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.


అధునాతన గృహోపకరణాలకు చిరునామా
అమ్మ ఫర్నిచర్ మాల్
మినీబైపాస్‌రోడ్, నెల్లూరు.
Latest & New Models
ప్రతి కొనుగోలు పై డిస్కౌంట్ కలదు



# నెల్లూరు కబుర్లు

## జిల్లాకొస్తున్న ముఖ్యమంత్రి



ఈ నెల 18వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన ఖరారైంది. ఆరోజు ఆయన దగదర్తి మండలం దామవరం వద్ద నిర్మించిన బిఎంఆర్ ఆక్వా ఫీడ్ ఫ్యాక్టరీని ప్రారంభించనున్నారు. అలాగే నెల్లూరు రూరల్ మండలం కనుపర్తిపాడు వద్ద విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విపిఆర్ విద్య స్కూల్‌ను ప్రారంభిస్తారు. జలదంకి మండలంలో నిర్మించిన రాష్ట్రంలోని తొలి ఫైబర్ చెక్‌డ్యాంను కూడా సీఎం ప్రారంభించనున్నారు.

## కార్పొరేషన్‌కు చెదలు



నెల్లూరు నగరపాలక సంస్థకు అవినీతి చెదలు పట్టిందన్న విషయం అందరికీ తెలిసిన వాస్తవమే. అయితే ఇప్పుడు నగరపాలక సంస్థ కార్యాలయ భవనానికి మామూలు చెదలు పట్టింది. కార్పొరేషన్ భవనమంతా కూడా చెదపురుగులు పాకుతున్నాయి. కార్పొరేషన్ ఆస్తిని తినడానికి పాలకులతో పోటీపడుతున్నట్లుగా చెద పురుగులు తయారయ్యాయి. మేయర్ ఛాంబర్‌ను 5లక్షల ఖర్చుతో మరమ్మత్తులు చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మొదట 2కోట్ల అంచనాతో మొదలుపెట్టి దాదాపు 8కోట్ల వ్యయంతో ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేశారు. కార్పొరేషన్ కార్యాలయంలో వుడ్‌ను ఎక్కువగా వాడుతుండడం, నిర్మాణ సమయంలో పునాదుల్లోనే చెదలు నివారణకు సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇప్పుడు కార్పొరేషన్ బిల్డింగ్‌ను అవినీతి లాగే చెదలు కూడా పట్టి పీడిస్తుంది.

## ఎన్‌జిఓలపై మండిపడ్డ కలెక్టర్

డిఇఓతో సహా జిల్లా విద్యాశాఖలో సస్పెండ్ చేసిన నలుగురిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ ఎన్‌జిఓ సంఘం నాయకులు సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం.జానకిని కలిసి కోరారు. ఇలాంటివేవో ముందే ఉండాలి. సమస్యను ముందు నా దృష్టికి తీసుకురాకుండా మీ పాటికి మీరు పెన్‌డౌన్లు, విలేకరుల సమావేశాలు పెట్టుకుంటారా? ఇదేనా పద్ధతి అంటూ ఆమె అసహనం వ్యక్తం చేసి వాళ్లిస్తున్న అర్జీని కూడా తీసుకోకుండా వెళ్లిపోయింది.

## బుల్లెట్‌పై బొమ్మిరెడ్డి చక్కర్లు



ప్రతి మనిషికి కొన్ని సరదాలుంటాయి. అయితే వాటిని అనుభవించడానికి కొందరికి వయసు, మరికొందరికి హోదా అడ్డొస్తుంది. పెద్దరికం ముసుగులో సరదాగా గడపలేరు. ఆ సరదాలను తీర్చుకోవడానికి కొందరు ప్రత్యేక సమయాన్ని ఎంచుకుంటారు. నెల్లూరుజిల్లా పరిషత్ ఛైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డికి బుల్లెట్ బైక్ నడపాలన్నది కోరిక. కాని జడ్పీ ఛైర్మెన్ హోదాలో ఆయన బుల్లెట్ బండి మీద ఆఫీసుకుపోలేడుగా! అందుకే రాత్రివేళల్లో అందరూ నిద్రపోయాక తన ఇంటి పరిసరాలలో ఇలా బుల్లెట్ నడుపుకుంటూ సంతోషంగా సరదాగా ఉంటున్నాడు.

## కమిషనర్‌పై మేయర్ రుసరుస

నగరపాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వర్లుపై మేయర్ అజీజ్ మండిపడ్డ సంఘటన ఇటీవల చోటుచేసుకుంది. నెల్లూరురూరల్ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తున్న ఆదాల రూరల్ పరిధిలోని పలు డివిజన్‌లలో జరుగుతున్న డ్రైనేజీ పనులను ఇటీవల పరిశీలించాడు. హంగూ ఆర్భాటం కోసం కమిషనర్‌ను కూడా పిలిచాడు. అధికార పార్టీ నాయకుడు కావడంతో కమిషనర్ వెళ్లక తప్పలేదు. ఇది తెలిసి మేయర్ అజీజ్ కోపంతో రగిలిపోయాడు. ఆదాల మంత్రి కాదు, ఎమ్మెల్యే కాదు, ఆయన పిలిస్తే ఎలా వెళతారని కమిషనర్‌ను ఘాటుగా నిలదీశాడు. దీనిపై కమిషనర్ రివర్స్ అటాక్ బాగానే ఇచ్చాడని, దీంతో మేయర్ కూల్ అయ్యాడని సమాచారం.

## గీతామయిలో మేకపాటి బర్త్‌డే



నెల్లూరు పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా నెల్లూరు బాలాజీ నగర్‌లోని గీతామయి వృద్ధుల ఆశ్రమంలో ఈ నెల 11వ తేదీన వృద్ధుల సమక్షంలో కేక్ కట్‌చేసి, అన్నదానం చేశారు. నెల్లూరు 3వ డివిజన్ వైయస్సార్సీపీ ఇన్‌ఛార్జి ఈదల ధనుజ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఈదల ముత్యాలరెడ్డి, పద్మజ, ఆశ్రమ వ్యవస్థాపకులు తమ్మినేని పాండు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ భక్తవత్సలరెడ్డికి..
## ప్రతిభా పురస్కారం



ప్రతిభా పురస్కారాన్ని అందుకుంటున్న డా॥ భక్తవత్సలరెడ్డి

నెల్లూరు సింహపురి ఆసుపత్రి గుండె వైద్య విభాగాధిపతి డాక్టర్ చిర్రా భక్తవత్సలరెడ్డికి ప్రతిభాపురస్కారం – 2016ను సృజన కల్చరల్ లిటరసీ ఆర్గనైజేషన్ ప్రదానం చేసింది. సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతీలో ఆ సంస్థ నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హోంశాఖ మంత్రి నాయిని నరశింహారెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ప్రముఖ సినీదర్శకులు తమ్మారెడ్డి భరద్వాజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏపి డిప్యూటి సిఎం కె.ఇ.కృష్ణమూర్తి, ఆర్గనైజేషన్ నిర్వాహకులు అంజనాచౌదరి, రమ్య, మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

## బాలల హక్కులను కాపాడాలి



సదస్సులో మాట్లాడుతున్న దేవరాల సుబ్రహ్మణ్యం

బాలల హక్కులను అందరూ పరిరక్షించాలని, బాలబాలికల జీవితాలను బాలకార్మిక వ్యవస్థకు బలిచేయరాదని, బాలలను మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు అందరూ కృషి చేయాలని వాకర్స్ అసోసియేషన్ మాజీ గవర్నర్ దేవరాల సుబ్రహ్మణ్యం అన్నారు. ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేకదినాన్ని పురస్కరించుకుని ఆ శాఖ నెల్లూరు విభాగంవారు స్థానిక ఏసి స్టేడియంలో ఆదివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, బాలల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. అధ్యక్షత వహించిన వాకర్స్ గవర్నర్ బి.మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచం మొత్తమ్మీద సుమారు 22 కోట్ల మంది బాలలు, మన దేశంలో 6 కోట్లమంది బాలలు బాలకార్మిక వ్యవస్థలోనే మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని కాపాడి, ఆ బాలలు దేశానికి ఉపయోగపడే మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు. స్వచ్ఛంధ సంస్థల కో-ఆర్డినేటర్ ఇవిఎస్ నాయుడు, వాకర్స్ మాజీ గవర్నర్ ఎం.వి సుబ్బారెడ్డి, కార్పొరేటర్ మన్నెం పెంచలయ్య, వాకర్స్ రంగారావు, సుబ్బరామిరెడ్డి, రాఘవరెడ్డి, హరిరావు తదితరులు పాల్గొన్నారు.

## బడికి వేళాయెరా...

వేసవి సెలవులు ముగిసాయి. పిల్లలు ఆటపాటలకు స్వస్తి చెప్పి పుస్తకాల బ్యాగులను భుజాలకెక్కించారు. బళ్లవైపు భారంగా కదిలారు. ఈ నెల 13వతేదీ నుండి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. కొన్ని ప్రైవేట్ స్కూళ్లను ఈ నెల 9వ తేదీనే తిరిగి తెరవాలనుకున్నప్పటికి విద్యాశాఖాధికారి ఆదేశాల వల్ల ఆ ప్రయత్నాల్ని విరమించుకున్నారు. అయితే 13వ తేదీ నవమి కావడంతో అన్ని స్కూళ్లలోనూ విద్యార్థుల హాజరు తగ్గింది. 15వ తేదీ మంచి ముహూర్తమని చెప్పి ఆరోజే అందరూ తమ పిల్లలను బళ్లకు పంపించారు.

## ఎన్‌డిఏలో
## విశ్వసాయి విద్యార్థి ఘనత



దేశంలోని అత్యున్నత ప్రామాణిక సంస్థ యూపిఎస్‌సి వారు విడుదల చేసిన నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్‌డిఏ) ఫలితాలలో నెల్లూరులోని విశ్వసాయి జూనియర్ కళాశాల ఎంపిసి విద్యార్థి అడుసుమిల్లి గౌరవ్ జాతీయ స్థాయిలో 11వ ర్యాంకు సాధించి నెల్లూరు జిల్లాకే కీర్తి తెచ్చాడు. మాగుంట లేఅవుట్‌లోని కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల ఛైర్మెన్ డాక్టర్ యన్.సత్యనారాయణ, వైస్‌ఛైర్మెన్ జి.కృష్ణమోహన్‌లు గౌరవ్‌ను అభినందించారు. జాతీయ స్థాయిలో కొన్ని వేలమంది విద్యార్థులు పోటీపడిన ఈ పరీక్షలో ప్రతిభ చూపి దేశ సేవ చేసుకునే అవకాశాన్ని దక్కించుకున్న గౌరవ్ ముమ్ముందు కూడా నెల్లూరుకు మంచిపేరు తేవాలని వారు ఆకాంక్షించారు.

## టీచర్లకూ డ్రెస్ కోడ్

జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు సోమవారం నుంచి పునఃప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో, ఈ విద్యాసంవత్సరం నుంచి ఉపాధ్యాయులు తప్పనిసరిగా డ్రెస్‌కోడ్ పాటించాలని జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల్లో సంప్రదాయ దుస్తులనే ధరించాలని, జీన్స్, చుడీదార్, పంజాబీ, లాల్చీ పైజమా తదితర దుస్తులను వినియోగించకూడదని స్పష్టంగా ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు.

## రిజర్వేషన్ టైం పెంపు

నెల్లూరు వేదాయపాలెం రైల్వేస్టేషన్‌లో ప్రయాణీకుల సౌకర్యార్థం సోమవారం నుండి రిజర్వేషన్ కౌంటర్, సాధారణ టిక్కెట్ బుకింగ్ కౌంటర్ పని వేళలను పెంచుతున్నట్లు నెల్లూరు చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ సతీష్ ఇటీవల పేర్కొన్నారు. రిజర్వేషన్ కౌంటర్ ఇకపై ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, తిరిగి సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 8గంటల వరకు పని చేయనున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు పనిచేస్తాయి. సాధారణ బుకింగ్ కౌంటర్ ఉదయం 6గంటల నుంచి రాత్రి 10గంటల వరకు పనిచేస్తాయని తెలిపారు.

# ట్రాక్టర్... టెర్రర్



- పొట్టేపాలెంరోడ్డుపై ఫార్ములా-1 రేస్
- నగరంలో విచ్చలవిడిగా పరుగులు
- బెంబేలెత్తుతున్న పాదచారులు
- ఇసుక వాహనాలకు అడ్డు అదుపు లేదు

*నెల్లూరురోడ్ల మీద ఇసుక ట్రాక్టర్లు యమదూతల్లా పరుగులు తీస్తున్నాయి. సందుల్లో గొందుల్లో ఇవి దౌడు తీస్తూ వాహనదారులను, పాదచారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. దాదాపు రెండొందలకుపైగా ట్రాక్టర్లు ప్రతి రోజూ నెల్లూరురోడ్లపై తిరుగుతూ ప్రజలకు దడ పుట్టిస్తున్నాయి.*

నెల్లూరు కొండాయపాలెం ప్రాంతంలో ఒక ఇసుక డంప్ యార్డ్‌ను ఏర్పాటు చేశారు. ఇక్కడ నుండి ట్రక్కుల్లో ఇసుకను శ్రీహరికోటలోని షార్‌కు తీసుకెళుతున్నారు. ఇసుక రీచ్‌ల నుండి ట్రక్కుల్లో ఇసుకను తీసుకెళ్లకూడదుకాబట్టి రీచ్ నుండి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను యార్డ్‌కు తరలిస్తున్నారు. నెల్లూరురూరల్‌లోని పొట్టేపాలెం, జొన్నవాడ రీచ్‌ల వద్ద నుండి ఇసుకను నింపుకున్న ట్రాక్టర్లు ఇరుకళలమ్మ గుడి, బట్వాడిపాలెం, శాంతినగర్, రత్నం స్కూల్స్ సందు మీదుగా మాగుంట లేఅవుట్, వెంకటేశ్వరస్వామి గుడి రోడ్, అన్నమయ్య సర్కిల్ మీదుగా కొండాయపాలెంరోడ్డులోకి ప్రవేశిస్తున్నాయి. అయితే ట్రాక్టర్లు నిదానంగా పోకుండా గాల్లో పోతున్నాయి. గట్టిగా 20ఏళ్లు లేని పిల్లలు కూడా ట్రాక్టర్లు నడుపుతూ ప్రమాద సంకేతాలను పంపుతున్నారు. నివాసాలుండే సందుల్లో ట్రాక్టర్లు తిరుగుతున్నాయి. ఇళ్లల్లోంచి పిల్లలు రోడ్ల మీదకొచ్చి ఆడుకుంటుంటారు. ట్రాక్టర్లకు సడెన్ బ్రేకులు పడవు. కాబట్టి అనుకోకుండా ప్రమాదాలు జరిగే ఆస్కారముంది. అదీగాక కేటాయించిన వేళల్లో కాకుండా ఇష్టమొచ్చినట్లుగా ట్రాక్టర్లు తిరుగుతున్నాయి. ఇక ఇసుక మీద ప్లాస్టిక్ పట్టలు కప్పాలి. దీనివల్ల గాలికి ఇసుక లేచి వెనుక వచ్చే వాహనదారుల కళ్లల్లో పడకుండా ఉంటుంది. కాని చాలా ట్రాక్టర్లలో ఇసుక మీద పట్టలు కప్పడం లేదు. వెనుక వాహనదారులకు ఇది బాగా ఇబ్బందిగా వుంది. విచ్చలవిడిగా తిరుగుతున్న ట్రాక్టర్ల వల్ల పలు ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. రాత్రివేళల్లో ట్రాక్టర్లు తిరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాల్సి వుంది.

# బాలల రక్షణ అందరి బాధ్యత

**- నెల్లూరుజిల్లా ఇన్‌ఛార్జి జడ్జి శ్యామలాదేవి**




బాలల రక్షణ, సంరక్షణ అందరి బాధ్యతని నెల్లూరుజిల్లా ఇన్‌ఛార్జి జడ్జి కె.శ్యామలాదేవి సూచించారు. సోమవారం నెల్లూరు దర్గామిట్ట పోలీస్ పరేడ్‌గ్రౌండ్‌లోని ఉమేష్‌చంద్ర మెమోరియల్ కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లా న్యాయసేవాధికార సంస్థ, సమగ్ర బాలల సంరక్షణ పథకం ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందికి జువైనల్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సభ్యులు, స్పెషల్ జువైనల్ పోలీస్ యూనిట్ సిబ్బందికి జువైనల్ జస్టిస్ యాక్ట్‌పై వర్క్‌షాపు జరిగింది. జడ్జి శ్యామలాదేవి మాట్లాడుతూ జువైనల్ జస్టిస్ యాక్ట్‌ను పకడ్బందీగా అమలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ సమాజంలో నిరాదరణకు గురైన బాలలను గుర్తించి వారిని చేరదీసి వారి భవితకు బంగారుబాట వేయాలన్నారు. ఏఎస్పీ బి.శరత్‌బాబు మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణకు తాము అన్ని శాఖల సమన్వయంతో శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో స్పెషల్ జువైనల్ యూనిట్‌ను మరింత బలోపేతం చేస్తామన్నారు. జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి సత్యవాణి మాట్లాడుతూ బాలల సమస్యల పరిష్కారానికి డిఎల్ఎస్ఎ కృషి చేస్తుందన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యావతి, జిల్లా న్యాయాధికారులు ఎం.శోభారాణి, కె.వాసుదేవన్, టి.కేశవ, పద్మ, జిల్లా బాలల సంరక్షణ అధికారి సురేష్, జయరాజ్, మురళీకృష్ణ, దేవరాజు, జిల్లాలోని 17 ప్రాజెక్టుల ఐసిడిఎస్ సిడిపిఓలు, హౌస్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# పథకాలను పటిష్టంగా అమలు చేయాలి

**- ఎస్సీఎస్టీ కమిషన్ ఛైర్మెన్ డా.కారెం శివాజీ**



ఎస్సీ ఎస్టీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలుచేసేందుకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ఎస్సీఎస్టీ కమిషన్ ఛైర్మెన్ డా. కారెం శివాజీ అధికారులకు సూచించారు. ఆదివారం నెల్లూరులోని జడ్పీ సమావేశ మందిరంలో ఆయన పలు శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధానంగా రాష్ట్రంలో నెల్లూరుజిల్లాలో ఎస్‌సి, ఎస్‌టి వర్గాలవారు ఎక్కువ సంఖ్యలో వున్నారని, వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థాయి నుంచి పటిష్టంగా అమలుచేసేందుకు అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. అట్రాసిటి కేసులు నీరుగారిపోకుండా ప్రతి నెలా చివరి రోజున 'సివిల్ రైట్స్ డే' నిర్వహించి నేరస్తులకు చట్టపరంగా శిక్షలు పడేలా చూడాల్సిన బాధ్యత పోలీసు అధికారులపై వుందన్నారు. అవసరమైన ప్రాంతాల్లో స్మశానాలు ఏర్పాటు చేయడంలో, ఎస్సీ ఎస్టీలకు ధృవీకరణ పత్రాలు మంజూరు చేయడంలో తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ అధికారులు వివిధ సంక్షేమ కార్యక్రమాల కింద మంజూరు చేస్తున్న రుణాలు, యూనిట్లను గ్రౌండింగ్ చేయడంలో బ్యాంక్ అధికారులతో చర్చించి రుణాలు మంజూరయ్యేలా చూడాలని సూచించారు. నకిలీ సర్టిఫికెట్లతో పనిచేస్తున్న ఉద్యోగులను గుర్తించి, అలాంటి వారిని తొలగించి, అర్హులైనవారు ఉద్యోగాలు పొందేలా చూడాలన్నారు. వివిధ శాఖల్లో వున్న బ్యాక్‌లాగ్ పోస్టులను ఈ నెలాఖరుకల్లా భర్తీచేసేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. మునిసిపల్ మంత్రి నారాయణ, జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎం.జానకి, జిల్లా ఎస్పీ విశాల్ గున్నీ, అదనపు జాయింట్ కలెక్టర్ ఆర్ఎస్ రాజ్‌కుమార్, గూడూరు సబ్‌కలెక్టర్ గిరిషా పి.ఎస్ తదితర అధికారులతో పాటు, మేయర్ అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు పోలీస్‌శాఖపై శివారెడ్డి ప్రింట్స్



శివారెడ్డి దంపతులను సత్కరిస్తున్న జిల్లా ఎస్పీ విశాల్ గున్నీ

అది చిన్న ఉద్యోగమైనా, పెద్ద ఉద్యోగమైనా... మనకు గుర్తుండిపోయేలా కాదు, మనల్ని పదిమంది గుర్తుపెట్టుకునేలా, పదికాలాల పాటు చెప్పుకునేలా పని చేయాలి. పదిమందికి మంచి చేసే అవకాశం ఏ రూపంలో వచ్చినా వదులుకోకూడదు. అలాంటి అవకాశాలను అందిపుచ్చుకుని నెల్లూరుజిల్లా పోలీసుశాఖలో 17ఏళ్ల సుదీర్ఘకాలం పాటు తన సేవలను అందించిన క్రమశిక్షణ, చిత్తశుద్ది కలిగిన అధికారే క్లూస్‌టీమ్ సిఐ ఆర్.శివారెడ్డి. ఈ ఫింగర్‌ప్రింట్ బ్యూరో ఇన్స్‌పెక్టర్ తన సమర్థవంతమైన పనితీరుతో నెల్లూరు పోలీసు శాఖపై తన ప్రింట్ వేసుకున్నాడు. అలాంటి అధికారి ఇటీవలే కర్నూలు క్లూస్‌టీం సిఐగా బదిలీ కావడం జరిగింది. అయితే 17ఏళ్ల పాటు శివారెడ్డి అందించిన సేవలను జిల్లా పోలీస్ యంత్రాంగం విస్మరించలేదు. ఆయన నెల్లూరు పోలీసులను చిరకాలం తన జ్ఞాపకాలలో దాచుకునేలా ఎవరికీ చేయనంతటి అరుదైన సత్కారంతో వీడ్కోలు పలికింది. పోలీసుశాఖలో ఎస్పీ, ఏఎస్పీ స్థాయి అధికారులకు కళ్యాణ మండపాలలో వీడ్కోలు సభలు నిర్వహిస్తుంటారు. మిగిలిన అధికారులకు పోలీసు సమావేశ మందిరంలో, లేదా వారివారి కార్యాలయాలలో వీడ్కోలు సభలు జరుపుతారు. కాని ఈ నెల 10వ తేదీన పోలీస్‌గ్రౌండ్‌లో శివారెడ్డి వీడ్కోలు సభను భారీఎత్తున ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ విశాల్‌గున్ని ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని శివారెడ్డి సేవలను, కీలకమైన నేరాలను ఛేధించడంలో అతను అందించిన సహకారాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించి ప్రశంసించారు. హోంగార్డ్స్ డిఎస్పీ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ ఉపన్యాసకులు కరిమద్దెల నరసింహారెడ్డి, గూడూరు డిఎస్పీ బి.శ్రీనివాస్, రెండోనగర సిఐ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొని శివారెడ్డిని, ఆయన సతీమణి ఉమారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శివారెడ్డి ఇన్నేళ్ళ సర్వీసులో తనకు సహకరించిన వారికి, తన పట్ల అభిమానంతో ఈ సన్మానం ఏర్పాటు చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

# కార్పొరేషన్ స్థలాలను కాపాడుకుందాం

**- ఎమ్మెల్యే డా॥ పి.అనిల్**



వాటర్ ట్యాంక్ ప్రహరీ గోడను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్

ఈ నెల 13న నెల్లూరు నగరంలోని 48వ డివిజన్ నందు గల పాత మున్సిపల్ కార్యాలయ సమీపంలో నూతనంగా రూ.9.50లక్షలతో నిర్మించిన వాటర్ ట్యాంక్ ప్రహరీగోడను నెల్లూరు నగర ఎమ్మెల్యే డా॥ పి.అనిల్‌కుమార్‌యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ నెల్లూరు నగరంలో చాలా ప్రాంతాల్లో కార్పొరేషన్ స్థలాలు అధ్వాన్నంగా ఉన్నాయని, వాటిని కార్పొరేషన్ నుంచి ప్రత్యేక నిధులు కేటాయించి పార్కులుగా తయారుచేస్తే ఆ ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పరంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారని, అయితే మొక్కుబడిగా మొక్కలు నాటమని కాకుండా, వాటి సంరక్షణ కూడా చేపట్టాలని సూచించారు. అన్ని డివిజన్లలో ఉన్న కార్పొరేషన్ స్థలాలను పట్టించుకోకుండా వదిలేస్తే ఆక్రమణలకు గురయ్యే పరిస్థితి ఉంది కాబట్టి, ఖచ్చితంగా ఆ స్థలాలను అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముక్కాల ద్వారకానాథ్, వైయస్సార్‌సిపీ ఫ్లోర్ లీడర్ రూప్‌కుమార్‌యాదవ్, కార్పొరేటర్లు కుంచాల కృష్ణవేణి, గోగుల నాగరాజు, దేవరకొండ అశోక్, నాయకులు కుంచాల శ్రీనివాసులు, జావిద్, రామయ్య, రవి, ముక్బుల్ తదితరులు పాల్గొన్నారు.

● హ్యాట్సాఫ్



# సేవలో... శ్రీమంతుడు

## ○ రేవూరుకు కొత్త వెలుగు.. సాయిశ్రీమంత్
## ○ అమ్మా-నాన్నల బాటలో గారాల తనయుడు

ఓ నిరుపేదగా వున్న వ్యక్తి..ఎంతో కష్టపడి ఉన్నతస్థాయిని సాధించి..తమ అమ్మా-నాన్నలు పుట్టిన గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేసి..ఆ గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసి..ఆ గ్రామప్రజలు కరువుబారిన పడి వలస పోకుండా కాపాడిన హీరో..కథతో వచ్చిన సినిమా 'శ్రీమంతుడు'. ఆ సినిమా రాకముందు నుంచీ జరుగుతున్న కథ ఈ శ్రీమంత్‌ది. అయితే, ఇది సినిమా కథ కాదు..నిజజీవితంలో జరుగుతున్న ఓ అద్భుతం. అమెరికాలో వుంటున్న ఓ ప్రవాస నెల్లూరీయుని కుటుంబానికి చెందిన ఓ 19 ఏళ్ళ కుర్రోడు..తమ తల్లిదండ్రులు పుట్టిన గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి సమాయత్తం కావడం, అందులోనూ ఇంత చిన్నవయసులోనే ఆ గ్రామాభివృద్ధికి అనేకవిధాల సేవలందిస్తుండడం ఎంతైనా విశేషమే. ప్రస్తుతం అమెరికాలో చదువుకుంటూ, అక్కడ కూడా సేవాభావంతో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ..అటు అమెరికా నుంచి ఇటు అనంతసాగరం దాకా..అందరి ప్రశంసలు అందుకుంటున్న సాయి శ్రీమంత్..నిజంగా సేవా 'శ్రీమంతుడే'!..

సేవాభావానికి పరిమితులుండవు. అది అమెరికా అయినా సరే, అనంతసాగరమైనా సరే. సేవ చేయాలన్న సదాశయం వుండాలే కానీ..సేవానిరతికి ఎల్లలు లేవు. బిడ్డలకు మంచిని బోధించి వారిని సన్మార్గంలో పెట్టే సంస్కారవంతులైన తల్లిదండ్రుల మార్గదర్శకత్వం వుండాలే కానీ, బిడ్డలు ఎంతటి కష్టానికైనా ఓర్చి.. అసాధ్యాన్ని సైతం సుసాధ్యం చేస్తారు. ఆ తల్లిదండ్రులు గర్వించేవిధంగా సమాజంలో మంచి పేరు తెచ్చుకుంటారు..అనేందుకు ప్రత్యక్ష ఉదాహరణ..సాయి శ్రీమంత్.

తల్లిదండ్రుల స్వగ్రామం..అనంతసాగరం మండలంలోని రేవూరు అనే చిన్న గ్రామం. జనాభా 3వేల లోపే వుంటారు. అయినా అక్కడ 3 పాఠశాలలు, ఒక హైస్కూలు వున్నాయి. దేవాలయాలున్నాయి. ఆ చిన్న పల్లెటూరులో నిరుపేద కుటుంబంలో పుట్టి, ఎంతో కష్టపడి ఇంజనీరింగ్ వరకు చదివి అమెరికాలో మంచి ఉద్యోగం సంపాదించి.. అక్కడే స్థిరపడిన విద్యావేత్త బోయెళ్ళ జనార్ధనరెడ్డి ఆయన తండ్రి. తల్లి పేరు లక్ష్మీతేజ. కష్టపడి ఉన్నతస్థాయికి వచ్చిన కుటుంబం వీరిది. తనను కని.. పెంచిన తల్లిదండ్రులు కూడా చల్లగా పది కాలాలపాటు హాయిగా వుండాలని కోరుకుంటూ రేవూరులో తమ తల్లిదండ్రుల కోసం పూరిగుడిశె స్థానంలో భవనాన్ని నిర్మించాడు జనార్ధనరెడ్డి. తల్లిదండ్రుల పట్ల వారికి వున్న ఈ అపారమైన ప్రేమాభిమానాలే సాయి శ్రీమంత్‌కు కూడా ఎంతో స్ఫూర్తిని కలిగించాయి. తల్లిదండ్రులే ఆదర్శంగా.. సేవాభావమే పరమార్ధంగా భావిస్తూ సాయిశ్రీమంత్ సేవామార్గాన్నే తన లక్ష్యంగా ఎంచుకున్నాడు. తమ తల్లిదండ్రులు జన్మించిన రేవూరు గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తూ.. తండ్రికి తగ్గ తనయుడుగా అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు. తమ అమ్మానాన్నలకు తన నాన్న ఇస్తున్న గౌరవం, చూపిస్తున్న ప్రేమ చిన్ననాటి నుండి గమనించిన శ్రీమంత్ తన నాన్న ఆశయాలే తన లక్ష్యంగా ఎంచుకున్నాడు.

### అమెరికాలోనూ అవార్డులు :

అమెరికాలో చదువుకుంటున్న సాయిశ్రీమంత్ అంటే అమెరికాలోనూ 'సేవా శ్రీమంత్'గా పేరు. అమెరికాలోని మెంఫిస్‌లో వైట్ స్టేషన్ హైస్కూల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం చేస్తున్నప్పుడే.. అంత చిన్న వయసులోనే విద్యలోనూ, సేవారంగంలోనూ ప్రతిభా పాటవాలతో ఎదుగుతూ నార్త్ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (నాటా) యూత్ టీమ్‌లోనూ, ఇండియా అసోసియేషన్ ఆఫ్ మెంఫిస్ యూత్ కమిటీలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గానూ వుండి, తాను చదువుకుంటున్న స్కూల్ కమ్యూనిటీ సర్వీస్ క్లబ్ ప్రెసిడెంట్‌గా వుంటూ ఆ స్కూల్‌కు అన్నివిధాలా సేవలందించాడు. అమెరికాలో జరిగిన మోడల్ యునైటెడ్‌నేషన్స్ కాంపిటీషన్లలోనూ శ్రీమంత్‌కు పలు ప్రధాన బహుమతులు వచ్చాయి. ఆర్థిక, మానవ వనరుల యాజమాన్యానికి సంబంధించిన పలు అంశాల్లోనూ శ్రీమంత్ రీజనల్ స్థాయిలోనూ, రాష్ట్రస్థాయిలోనూ అవార్డులను అందుకున్నాడు. ప్రస్తుతం కాలిఫోర్నియా యూనివర్శిటీలో బిజినెస్ అడ్మినిస్ట్రేషన్-ఎకనమిక్స్‌లో ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. గ్రామాభ్యుదయమే దేశాభ్యుదయమని విశ్వసిస్తూ, గ్రామాలను స్మార్ట్ విలేజ్‌లుగా తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపునందుకుని, తన తల్లిదండ్రులు, పూర్వీకుల పుట్టినిల్లయిన 'రేవూరు' గ్రామానికి సేవలందించాలనే తపనతో మరింత ఉత్సాహంతో ఆ గ్రామాన్ని దత్తత తీసుకునేందుకు ఆసక్తి చూపుతూ ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబుకు, జిల్లా కలెక్టర్ శ్రీమతి జానకి తదితరులకు లేఖ కూడా రాశారు. రేవూరుకు తనవంతు సేవలందించేందుకు, తన తల్లిదండ్రుల సహకారంతో అక్కడ సేవా కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించి ఆ గ్రామానికి కొత్త వెలుగులు ప్రసరింపజేసేందుకు భారీ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాడు. చిన్నవాడైనా.. పెద్ద సంకల్పంతో సేవాభావంతో ముందుకు దూసుకుపోతున్న శ్రీమంత్‌కు..వారి కుటుంబసభ్యులందరికీ... హ్యాట్సాఫ్!...



రేవూరులో ఉచిత వైద్య శిబిరం...



ఆలయ అభివృద్ధి...



పాఠశాలకు బెంచీల ఏర్పాట్లు...




పాఠశాలకు మొక్కల పెంపకంతో పచ్చదనం....



పాఠశాలలో సరస్వతీ విగ్రహం ఏర్పాటు

## నాటి పేదరికం ఏనాటికీ మరచిపోలేను : జనార్ధన్‌రెడ్డి



రేవూరులో అమ్మా-నాన్నల నిలయం

'చిన్నవానొచ్చినా జలజలా ఉరిసే ఇల్లు.. సరిగా పడుకునేందుకు కూడా చాలని కుక్కి మంచం.. కడు పేదరికం.. ఒకప్పటి మా స్థితి ఇది. మా తల్లిదండ్రులు సుబ్బమ్మ-మాల కొండారెడ్డిలకు నేనంటే ఎంతో ఇష్టం. వారు నిరుపేదలుగా వున్నప్పటికీ..మా అమ్మా-నాన్నా నన్ను కష్టపడి చదివించారు. వ్యవసాయ పనులు చేసుకుంటూనే నన్ను ఇంజనీరింగ్ దాకా చదివించారంటే అందుకు వారెంతగా శ్రమపడ్డారో!..వారి కష్టాన్ని చూసి నేను ఇంకా కష్టపడి చదువుకున్నా. ఇప్పుడు అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉద్యోగం చేస్తున్నా. నన్నెంతో కష్టపడి చదివించిన మా అమ్మా-నాన్నలు ఆ కుక్కిమంచాల్లోనే జీవితాలు గడపకుండా, వారి కోసం ఒక అద్భుతమైన భవనాన్ని కట్టించా. ఇప్పుడు వారిద్దరూ ఆ ఇంట్లోనే వుంటుండడం నాకెంతో ఆనందాన్ని కలిగిస్తోంది. అంతేకాదు, నాకు ఇద్దరు పిల్లలు. కుమార్తె పేరు సాయి ప్రవర్తిక. కుమారుడు సాయి శ్రీమంత్. శ్రీమంత్‌కు చిన్నతనం నుంచీ సేవాభావం పట్ల ఎంతో ఆసక్తి. మంచి భావాలతో పెరుగుతూ అమెరికాలోనూ మంచిపేరు తెచ్చుకున్నాడు. మేము పుట్టిన రేవూరు గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే శ్రీమంత్ సంకల్పం..అది మా ఇంటిల్లిపాదికీ ఎంతో ఇష్టం కూడా. ఇప్పటికే గ్రామంలో పాఠశాలల అభివృద్ధికి, ఆలయాల జీర్ణోద్ధరణకు మా వంతు కృషి చేశాం. పాఠశాలకు అవసరమైన బెంచీలు, విద్యార్థులకు పుస్తకాలు ఉచితంగా ఇచ్చాం. శ్రీమంత్ ఇక్కడి పాఠశాల అభ్యున్నతి కోసం అమెరికా నుంచే డిజిటల్ క్లాస్‌రూమ్ ఏర్పాటుచేసి, ఇక్కడి బాలబాలికల చదువుల కోసం మంచి బోధన ఏర్పాటు చేయాలనే సంకల్పంతో వున్నాడు. మా తల్లిగారి ఆశయం ఒకటుంది. 'మనలాగా నిరుపేదలుగా పుట్టినవారు ఈ గ్రామంలో ఎందరో వున్నారు.. గ్రామాన్ని అభివృద్ధి చేస్తే గ్రామస్తులకందరికీ ప్రయోజనం వుంటుంది..” అంటారామె. ఆమె కోరిక మేరకు రేవూరును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు మేమంతా కృషి చేస్తున్నాం.



జనార్ధన్ కుటుంబం

## త్వరలో 'అమ్మా-నాన్నల సేవాలయం'



అమ్మా-నాన్నలతో జనార్ధన్

“మా కోసం కట్టిన ఇంటికి అమ్మానాన్నల నిలయం అని పేరు పెట్టావు, మరి ఇంకా ఎంతోమంది అమ్మానాన్నలు అనాధలుగా వున్నారు నాన్నా... వారి కోసం కూడా ఏదైనా చెయ్యి” అన్న మా తల్లిగారి కోరిక మేరకు భవిష్యత్తులో రేవూరులో సుమారు 20 ఎకరాల స్థలాన్ని సేకరించి ఆ స్థలంలో ఓ అద్భుతమైన 'అమ్మా-నాన్నల సేవాలయం'ను స్థాపించాలని, దానికో ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి, గ్రామస్తులందరికీ ఉపయోగపడేవిధంగా ఆ సేవాలయాన్ని తీర్చిదిద్దాలని మేము భావిస్తున్నాం. బేబీ కేర్ స్థాయినుంచి హైస్కూలు స్థాయి దాకా బాలబాలికల చదువు కోసం అన్ని వసతులు ఆ సేవాలయంలో ఏర్పాటుచేయాలని, పేదలకు ఉపాధికోసం శిక్షణ ఇవ్వాలని శ్రీమంత్, మా కుటుంబసభ్యులం అందరం కృషిచేస్తున్నాం. మా మేనమామ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, జడ్పీ ఛైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి.. ఇలా ఎందరో మా కుటుంబసభ్యులు.. బంధువులు, సన్నిహితులు, ఆత్మీయులందరి సహకారం వుంది. ఇందులో శ్రీమంత్ చేస్తున్న కృషి నిజంగానే అపూర్వం. మా ఈ ప్రయత్నం దిగ్విజయం కావాలని.. ఆ భగవంతుడిని వేడుకుంటూ రేవూరులో గాయత్రి మహాయజ్ఞం కూడా నిర్వహిస్తున్నాం. ఆ భగవంతుని ఆశీస్సులు..మీ అందరి చల్లని దీవెనలు కూడా ఆశిస్తున్నాం.

## 18,19 తేదీల్లో గాయత్రి మహాయజ్ఞం

రేవూరు గ్రామంలో జడ్పీ ఉన్నతపాఠశాల ఆవరణంలో ఈనెల 18, 19 తేదీల్లో అష్టోత్తర శతకుండీయ గాయత్రి మహాయజ్ఞం నిర్వహించేందుకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. 18వ తేది సాయంత్రం 108 కలశాలతో కలశయాత్ర, అనంతరం సహస్రదీపయజ్ఞం జరుగుతుంది. 19వ తేది ఉదయం 9 గంటలనుంచి 108 కుండాలలో గాయత్రి మహాయజ్ఞం ప్రారంభమవుతుంది. అనంతరం అన్నదానం నిర్వహిస్తాం. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే. గ్రామప్రజల ఆశీస్సులతో జరిగే ఈ కార్యక్రమం గ్రామాభ్యుదయానికి బాటలు వేస్తుందని మేం మనసారా విశ్వసిస్తున్నాం.

తన అమ్మానాన్నలకు జనార్ధన్‌రెడ్డి ఇస్తున్న ప్రాధాన్యం, తన నాన్న వారికిస్తున్న విలువ చూసిన శ్రీమంత్... వీరంతా తమ గ్రామ ప్రజల కోసం చేస్తున్న కృషి... ఇవన్నీ వినడానికి సినిమా కథలా వున్నా, మనముందు ఆవిష్కరించబడిన అద్భుతాలు. మనస్ఫూర్తిగా ఈ కుటుంబాన్ని అభినందిస్తోంది 'లాయర్'.

# రెండు క్షణాలుగా రెండేళ్ళు

## చంద్రబాబుతో తుంటర్వ్యూ

శ్రీను గల్పిక

అది అమరావతి రాజధానిలోని హైటెక్‌రత్న, ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యాలయం. హాల్‌లో కూర్చుని చంద్రబాబు టీవీలో న్యూస్ చూస్తున్నారు. ఆయన పక్కనే మంత్రులు నారాయణ, అచ్చెన్నాయుడు, రావెళ్ల కిషోర్‌బాబు, యనమల రామకృష్ణుడు, బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, పల్లె రఘునాథరెడ్డిలు కూడా ఉన్నారు. కాపు రిజర్వేషన్ల కోసం ముద్రగడ దీక్షకు సంబంధించిన వార్తలు తెలుగుదేశం అనుకూల ఛానెల్స్‌లో రాకపోవడంతో చంద్రబాబు 'సాక్షి' ఛానెల్ పెట్టాడు. ఆ ఛానెల్‌లో ముద్రగడ దీక్షను మహాత్మాగాంధీ దీక్షతో పోలుస్తూ చూపిస్తున్నారు. ముద్రగడను పోలీసులు అరెస్ట్ చేసి తీసుకుపోయే దృశ్యాలను పదేపదే చూపిస్తూ... భారతీయుల పట్ల మొఘలులు, బ్రిటీషోళ్లు కూడా ఇంత క్రూరంగా ప్రవర్తించలేదు. ప్రజాస్వామ్య చరిత్రలో ఇదొక చీకటి దినం... ఒక జాతీయోద్యమ నాయకుడిని అన్యాయంగా అరెస్ట్ చేశారు. ఇది కాపు జాతికి కాదు తెలుగుజాతికే తీరని అవమానం... అని న్యూస్ రీడర్ వార్తలు చదువుతున్నాడు. ఆ వార్తలు చూసి చంద్రబాబుకు చిర్రెత్తుకొచ్చింది... టేబుల్ మీదున్న పేపర్ వెయిట్‌ని తీసుకుని టీవీకేసీ గురిచూసి కొట్టాడు. అది తగిలి టీవీ భళ్లున పగిలిపోయింది. ఆ సౌండ్‌కు లోపలున్న భువనేశ్వరీదేవి... ఏమైందోనని ఆదుర్దాగా పరిగెత్తుకుంటూ వచ్చి... ఏమైందని అడిగింది. చంద్రబాబు... ఆ సాక్షి టీవీని పగలగొట్టా, ఇక ఆ టీవీని చూసే ఖర్మ మనకు తప్పిందన్నాడు. అది విని భువనేశ్వరీదేవి... మీ తెలివి తెల్లారినట్లే వుంది. మీరు పగలగొట్టింది సాక్షి టీవీని కాదు, లక్ష పెట్టి కొన్న మన ఎల్ఇడి టీవీని. ఇప్పటి నుండి సాక్షి టీవీనే కాదు... ఇంక ఏ ఛానెల్‌ను చూడలేము.. అయినా మన ఇంట్లో టీవీని పగలగొడితే 'సాక్షి'టీవీ మనం మాత్రమే చూడకుండా ఉండగలం... అదే ఎంఎస్‌ఓలను బెదిరిస్తే అన్ని ఇళ్లల్లోనూ 'సాక్షి' టీవీని చూడకుండా చేయొచ్చు. ఇంత చిన్న లాజిక్ ఎలా మిస్సయ్యారండీ... అని అంది. ఆమె మాటతో చంద్రబాబు మనసులో ఇంతపెద్ద ఇంటర్నేషనల్ మేధావిని, ఇంత చిన్న లాజిక్ ఎలా మిస్సయ్యానని మనసులో అనుకున్నాడు. అంతలో 'ఫుకార్-9' టీవీ ప్రతినిధులు అక్కడకు వచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన సందర్భంగా వాళ్లు చంద్రబాబును ఇంటర్వ్యూ చేయడానికొచ్చారు. వాళ్లు కెమెరా, మైక్ సెట్ చేసి ఇంటర్వ్యూ మొదలుపెట్టారు.

**రిపోర్టర్ :** చంద్రబాబు గారూ... ఈ రెండేళ్లు ఎలా గడిచిపోయాయి?

**చంద్రబాబు :** రెండేళ్లు రెండు క్షణాలుగా గడిచిపోయాయి. నేను గుంటూరు హైవే పక్కన టెంకాయ చెట్ల మధ్య ముఖ్యమంత్రిగా మొన్న ప్రమాణస్వీకారం చేసినట్లుంది. అప్పుడే రెండేళ్లంటే నమ్మశక్యం కావడం లేదు. నా పనితో కాలం కూడా పోటీ పడలేదు. నేను కేంద్రప్రభుత్వాన్ని ఒకటి డిమాండ్ చేయబోతున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కాల పరిమితిని ఐదేళ్ల నుండి పదేళ్లకు పొడిగించాలని కోరబోతున్నాను. అవసరమైతే దీనికి రాజ్యాంగ సవరణకైనా పట్టుబడతాను.

**రిపోర్టర్ :** వైకాపా ఎమ్మెల్యేలను మీరు 20 నుండి 30కోట్ల వరకు పెట్టి కొంటున్నారని ప్రతిపక్ష నేత జగన్ చేస్తున్న ఆరోపణల్లో నిజమెంత వరకు ఉందంటారు?

**చంద్రబాబు :** ప్రపంచంలో ప్రతిదాని విలువ పెరుగుతుంది. నా చిన్నప్పుడు సవర బంగారం ధర రెండొందలుండేది. ఇప్పుడు పాతిక వేల రూపాయలైంది. హీరో సైకిల్ 100రూపాయల కొచ్చేది. ఇప్పుడు నాలుగు వేలయ్యింది. కిలో కందిపప్పు రెండు రూపాయలు... ఇప్పుడు 200 రూపాయలు. అంతెందుకు 1992లో ఒక్కో ఓటు విలువ 50రూపాయలే! ఇప్పుడు సగటున వెయ్యి రూపాయలైంది. పదేళ్ల క్రితం లక్ష రూపాయలున్న ఎకరా భూమి ఇప్పుడు కోటి రూపాయలైంది. మరి ప్రపంచంలో అన్నింటి విలువ పెరిగినప్పుడు ఎమ్మెల్యేల విలువ పెంచితే తప్పేంటి! మేం వైకాపా ఎమ్మెల్యేలను ఎన్ని కోట్లు ఇచ్చి కొన్నాం అన్న విషయాన్ని పక్కన పెడితే, రేపు ఎవరు ఎమ్మెల్యేలను కొనాలన్నా 20కోట్లకు పైన ఇచ్చుకోవాల్సిందే! ఎమ్మెల్యేల విలువ ఆ విధంగా పెంచిన ఘనత మాదే!

**రిపోర్టర్ :** కేంద్రం ఓ పక్క పోలవరం ప్రాజెక్ట్‌ను మంజూరు చేసి ఉండగా మీరు 1300కోట్లు వృధా అయ్యే పట్టిసీమ ప్రాజెక్ట్ ఎందుకు పెట్టుకున్నట్లు?

**చంద్రబాబు :** మనకు దాహం అయ్యింది. ఇంకో గంటల్లో వచ్చే వాటర్ ట్యాంకర్ కోసం ఆగుతామా? లేక పక్కనే వున్న కూల్‌డ్రింక్ షాపులో 'కిన్లే' వాటర్ బాటిల్ కొనుక్కుని తాగుతామా? ఇది కూడా అంతే పోలవరం వచ్చేదాకా దాహానికి ఆగలేం కాబట్టి పట్టిసీమను పెట్టుకున్నాం.

**రిపోర్టర్ :** దాహం అంటే ఏ దాహం సార్?

**చంద్రబాబు :** ఆ జగన్ చెప్పినట్లు అవినీతి దాహం కాదులేండి?

**రిపోర్టర్ :** ఈ ఐదేళ్లలో అమరావతి రాజధాని పూర్తవుతుందంటారా?

**చంద్రబాబు :** ఈ ఐదేళ్లలో రాజధాని డిజైన్ పూర్తవుతుంది. అలాగే ఏ నగరంలా రాజధానిని నిర్మించాలన్నది కూడా రాబోయే మూడేళ్లలోపే నిర్ణయిస్తాం. ఇందుకోసం నేను, నా మంత్రులు కలిసి మరో పాతిక దేశాల దాకా తిరిగి రావాల్సి వుంది.

**రిపోర్టర్ :** రాజధానికి భూములిచ్చిన రైతులకు అన్యాయం జరుగుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి? దీనికి మీ సమాధానం.

**చంద్రబాబు :** ఇక్కడ రైతులు నా ఫోటోను వాళ్ల ఇళ్లల్లో పెట్టుకుని పూజించుకోవాలి! వాళ్ల బ్రతుకులను ఒక్క సంతకంతో మార్చింది నేనే! వెలగపూడి, ఉద్దండరాయపాలెం, నంబూరు... ఇవన్నీ మొన్నటి దాకా పల్లెటూర్లు... కాని ఇప్పుడు రాష్ట్ర రాజధాని అయ్యాయి. రైతులు కూడా పల్లెటూర్లో కాకుండా ఒక ప్రపంచ స్థాయి రాజధానిలో కాపురముంటున్నారు. రైతుల వేషాన్ని వ్యవహారశైలిని కూడా మార్చేయబోతున్నాం. ఇక నుండి రైతులెవరూ పంచెలు చొక్కాలు వేసుకోకూడదు. ప్రతి రైతుకు సూటూ, కోటు అందించబోతున్నాం. కాళ్లకు వేసుకునే బూట్లు, చలువ అద్దాలు కూడా ఇవ్వబోతున్నాం. ప్రతి రైతుకు ల్యాప్‌టాప్ లేదా ట్యాబ్, వాటిని పెట్టుకోవడానికి బ్యాగ్ ఇస్తాం. ఇక రైతులు తమ భూములకు పరిహారంగా రాజధాని ప్రాంతంలో ప్రభుత్వం ఇచ్చే కమర్షియల్ స్థలాలలో పెద్దపెద్ద మల్టీప్లెక్స్‌లు, షాపింగ్ మాల్స్, సాఫ్ట్‌వేర్ కంపెనీలు పెట్టుకోవచ్చు. నివాస స్థలంలో అపార్ట్‌మెంట్లు కట్టుకుని రెండు చేతులా సంపాదించుకోవచ్చు.

**రిపోర్టర్ :** గోదావరి పుష్కరాలు 2వేల కోట్లు ఖర్చుపెట్టి చేయడం అవసరమా?

**చంద్రబాబు :** చరిత్రలో నిలిచిపోవాలంటే అలాగే చేయాలి. ఇంకో పాతికేళ్ల తర్వాతయినా పుష్కరాలొచ్చాయంటే నేనే గుర్తొస్తాను. ఎందుకంటే 2015లో చంద్రబాబు 2వేల కోట్లు ఖర్చుపెట్టి పుష్కరాలు జరిపాడురా అని జనం అనుకుంటారు. దీనివల్ల పేరుకు పేరు... ఖర్చుకు ఖర్చు.

**రిపోర్టర్ :** మీ రాజకీయ వారసుడిగా లోకేష్‌ను సీఎంను చేసే ఆలోచన వుందా?

లోపల్నుండి ఆ మాటను విన్న లోకేష్ రక్కున పరుగెత్తుకుంటూ వచ్చి... నాన్నారు ఒప్పుకుంటే నేను ఈ క్షణమైనా సీఎంను కావడానికి రెడీయండి అని కెమెరా ముందు చెప్పాడు. వదులుకోవడానికి నేను రెడీగా లేనులెండి అంటూ చంద్రబాబు లేచాడు.

---

### మేషం



అశ్విని, భరణి, కృతిక 1 పాదము

కుటుంబసభ్యులతో సర్దుబాటు చేసికొని పోవలసి ఉంటుంది. పెట్టుబడులు, పొదుపు పథకాల మీద దృష్టి పెడతారు. వృత్తిపరంగా స్థిరపడే నిర్ణయాలు తీసికొనాలి. ఖర్చులు ఎక్కువగా ఉండినా ప్రయోజనకరంగా ఉంటాయి. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి సంతృప్తికరం. అనుకున్న పనులకు అడ్డంకులుండినా ప్రయోజనం సాధిస్తారు. శుభకరమైన వార్తలు వింటారు.

### వృషభం



కృతిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2పాదాలు

ఉద్యోగుల సమర్థతకు ప్రతిఫలం, గుర్తింపు లభిస్తుంది. ప్రయాణాలుంటాయి. ఒత్తిళ్ళు, చికులు సర్దుబాటై మానసికంగా స్థిమితపడతారు. వృత్తి జీవనం కలవారికి, ఉపాధి వర్గాలకు ఆదాయం బాగుంటుంది. బంధువర్గంతో సఖ్యత సరిగా ఉండదు. అనుకున్న పనులు సక్రమంగా జరుగుతాయి. మొగమాటాలకు పోయి హామీలు, అప్పులు ఇవ్వవద్దు.

### మిథునం



మృగశిర 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

గృహ వస్తు వాహన రిపేర్లు ఖర్చులుండగలవు. తొందరపాటు నిర్ణయాలు, తొందరపాటు ప్రవర్తన ఉండకూడదు. ఆరోగ్యం సరిగా ఉండదు. వారాంతంలో శుభవార్త వింటారు. బంధువర్గంతోను, సోదరులతోను విభేదాలు రాకుండా జాగ్రత్తపడండి. వృత్తి వ్యాపారాలు సామాన్యంగా సాగుతాయి. అనుకోని ఖర్చులు పైనబడి ఋణం చేయవలసి వస్తుంది.

### కర్కాటకం



పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో జాగ్రత్త అవసరం. లేకుంటే అధికారులు, పబ్లిక్‌తో సమస్యలు రాగలవు. అనుకున్న పనులకు కొద్ది ఇబ్బందులుండినా సక్రమంగా రాగలవు. ఆదాయము ఖర్చు సరిపోతుంటుంది. కుటుంబ సౌఖ్యము బాగుంటుంది. వ్యాపారవృద్ధికి, కొత్త పెట్టుబడులకు అవకాశాలుంటాయి. కొత్త కాంట్రాక్టులు, స్థిరాస్తుల లావాదేవీలు అందుబాటు కాగలవు.

### సింహం



మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

అనుకోని ఆర్థిక అవకాశాలు లభించగలవు. చేపట్టిన పనులకు ఆటంకాలను, సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకొనాలి. ఆర్థిక లావాదేవీలు ప్రశాంతంగా సాగుతాయి. వృత్తి వ్యాపారాలలో ఆదాయము, అభివృద్ధి సంతృప్తికరంగా ఉంటుంది. అనుకోని కొత్త వ్యక్తులను కలుసుకొనడం జరుగుతుంది. విద్యావకాశాలు, ఆరోగ్యం బాగుంటుంది. సత్కర్మలకు సహాయం చేస్తారు.

### కన్య



ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

వృత్తి ఉద్యోగాలలో గుర్తింపు, సామర్థ్యము బాగుంటుంది. కోర్టు కేసులు వాయిదా పడతాయి. ఆర్థికాభివృద్ధి అవకాశాలు చేజారిపోవడం, ఆర్థిక ఇబ్బందులు కలగడం ఉంటుంది. ఆదాయం కన్నా ఖర్చులెక్కువగా ఉంటాయి. సమావేశాలు తీర్మానాలలో మీ సలహాలు ఆమోదింపబడగలవు. విద్యావకాశాలు బాగుంటాయి. ఉద్యోగ ప్రయత్నాలలో అనుకూలత బాగుంది.



బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు
బాలాజీనగర్, నెల్లూరు

## రాశి - మీ వాసి

తేది. 17.6.2016 నుండి
తేది. 23.6.2016 వరకు

ఈ వారం వృషభంలో బుధుడు, మిథునంలో రవిశుక్రులు, సింహంలో గురు రాహువులు, తులలో వక్రకుజుడు, వృశ్చికంలో శని, కుంభంలో కేతువు, వృశ్చిక ధనుర్మకర రాశులలో చంద్రుడు సంచరిస్తారు.

**పంచాంగము:**
శుక్రమౌఢ్యమి జరుగుచున్నది.
తేది 20 సోమవారం ఏరువాక పౌర్ణమి

**జ్యేష్ఠ మాస శుక్లపక్ష తిథులు**

| | | | |
|---|---|---|---|
| తేది. 17 | శుక్ర | ద్వాదశి | ప॥ గం.11.28వ॥ |
| తేది. 18 | శని | త్రయోదశి | ప॥ గం.1.19వ॥ |
| తేది. 19 | ఆది | చతుర్దశి | ప॥ గం.2.52వ॥ |
| తేది. 20 | సోమ | పూర్ణిమ | సా॥ గం.4.02వ॥ |
| తేది. 21 | మంగళ | పాడ్యమి | సా॥ గం.4.42వ॥ |
| తేది. 22 | బుధ | విదియ | సా॥ గం.4.53వ॥ |
| తేది. 23 | గురు | తదియ | సా॥ గం.4.32వ॥ |

### తుల



చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

శుభవార్తలు వింటారు. విలువైన వస్తువులు సమకూర్చుకొంటారు. సాంకేతిక, వైద్య, శాస్త్ర రంగాల వారికి ప్రోత్సాహకాలు అందగలవు. ఆరోగ్యం ఫరవాలేదు. తొందరపాటు మాటలు, ప్రవర్తన, నిర్ణయాలు చేయకండి. వృత్తి వ్యాపారాలలో ఆదాయము, ఆర్థికస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. కుటుంబంలో అవగాహన లోపం వల్ల ఇబ్బందులుండి సర్దుకుంటాయి.

### వృశ్చికం



విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

స్థిరాస్తుల లావాదేవీలు, పొదుపు పథకాలపై దృష్టి పెడతారు. ఉద్యోగులకు సమర్థత, అదనపు బాధ్యతలు పెరుగుతాయి. హోల్‌సేల్ వ్యాపారులు, స్టాకిస్టులకు ఆదాయం బాగుంటుంది. చిల్లర వ్యాపారులకు ఆశించినంత రాబడి ఉండదు. కోర్టు వ్యవహారాలు పెండింగ్‌లో ఉంటాయి. ఉన్నత విద్యావకాశాలు దొరకగలవు. అనవసర వ్యవహారాలలో తలదూర్చకండి.

### ధనుస్సు



మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

సోదరులు, బిడ్డల వల్ల సమస్యలుండగలవు. అయినా సమర్థతతో సర్దుబాటు చేసికొంటారు. సంస్థల యజమానులకు, గృహ నిర్మాణదారులకు వర్కర్లతో సమస్యలు రావచ్చును. షేర్‌మార్కెట్ నిరాశ కలిగించగలదు. ఉద్యోగార్థులకు అవకాశాలు దొరకగలవు. శుభకార్య ప్రయత్నాలు అనుకూలించవు. ఆదాయము ఖర్చులు సమానంగా ఉంటాయి.

### మకరం



ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

శుభకార్యాలకు, బిడ్డల ఉన్నత విద్యకు శ్రమిస్తారు. కొత్త పెట్టుబడులు, నూతన వ్యాపారాల ఆలోచనలు రూపం దాల్చును. వృత్తి వ్యాపారాలు వేగవంతమై అభివృద్ధి ఆదాయం బాగుంటుంది. చిన్నచిన్న కుటుంబ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించగలరు. ప్రభుత్వ అనుమతులు, దూరప్రాంత ప్రయాణాలు నిర్ణయం కాగలవు. ఋణాలు మంజూరు కాగలవు.

### కుంభం



ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

విలువైన వస్తువులు ఆభరణాలు సమకూర్చుకొంటారు. దూరప్రాంతం నుండి ఆహ్వానాలు అందుకుంటారు. పెట్టుబడులకు మంచి అవకాశాలుంటాయి. కుటుంబ సౌఖ్యం, ఆరోగ్యం బాగుంటుంది. ఇతరులకు సహాయపడతారు. ఉద్యోగులకు ప్రమోషన్లు స్థానమార్పులుంటాయి. శుభ కార్యాలు నిర్ణయమగు అవకాశమున్నది. ఆర్థిక ఆలోచనలు పథకాలు కార్యరూపం దాల్చుతాయి.

### మీనం



పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

కొత్త పెట్టుబడుల ఆలోచన ప్రస్తుతం మానుకొనండి. రావలసిన బాకీలు కొంతమేరకు లభించడం, కోర్టు కేసులందు అనుకూలత కలదు. ఆర్థిక పరమగు విషయాలలో జాగ్రత్త అవసరం. తొందరపాటు నిర్ణయాలు చేయవద్దు. శుభకార్య ప్రయత్నాలు వాయిదా పడతాయి. పెద్దలను, ప్రముఖులను కలుసుకుంటారు. కలిసి వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసికొనండి.

# కష్టంతో కాదు... ఇష్టంతో చదవండి

**- డిఎస్పీ బి.శ్రీనివాస్**

నేటి విద్యార్థులే రేపటి పౌరులని డిఎస్పీ బి.శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పిఎస్ఆర్ ట్రస్టు సహకారంతో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను ఆయన ఇటీవల అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదివితే మంచి ఫలితాలను సాధిస్తారన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొనకా దేవసేన మాట్లాడుతూ పిల్లలను చదివించేందుకు తల్లిదండ్రులు పడుతున్న శ్రమను మరవకూడదన్నారు. పిఎస్ఆర్ ట్రస్టు ద్వారా పిల్లలకు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు టైటాన్ వాచ్‌లు, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జె.వి.వి అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, కార్యదర్శి నాగరాజు, బిఎస్పీ పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయ కులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



డిఎస్పీ నుండి జ్ఞాపికను అందుకుంటున్న విద్యార్థులు

## డివిజన్ గూడూరు వార్తలు

### అబ్దుల్ కలాం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# మజ్జిగ, నిమ్మరసం చలివేంద్రాలు

గూడూరు ఎంపిడివో కార్యాలయం ఎదుట గత 41రోజులుగా అబ్దుల్ కలాం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆ ట్రస్టు వ్యవస్థాపకులు సయ్యద్ తాజుద్దీన్ మజ్జిగ, నిమ్మరసం చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. క్రమం తప్పకుండా ప్రతిరోజూ పాదచారులకు, పేదలకు నిమ్మరసం, మజ్జిగ అందిస్తున్న ట్రస్టు సేవలను పోస్టల్ శాఖాధికారులు గుర్తించారు. ఒక్కరోజు మజ్జిగ, నిమ్మరసం కోసం పోస్టల్ శాఖ అధికారులు నగదును సమకూర్చారు. ఈ సందర్భంగా పోస్ట్‌మాస్టర్ రవికుమార్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం చారిటీస్‌ను అభినందించారు. అదే విధంగా ఎంపిడివో భవాని, ఆర్అండ్‌బి ఇఇ గంగాధర్, సబ్‌రిజిస్ట్రార్ సుబ్బరాయుడు, పంచాయతీరాజ్ అధికారి రియాజ్ అహ్మద్, ఏరియా ఆసుపత్రి వైద్యురాలు పద్మావతి తదితరులు సహకారం అందించినట్లు నిర్వాహకులు తాజుద్దీన్ పేర్కొన్నారు. ప్రజానాయకులు కాలేషా, పోస్టల్ అధికారులు పాల్గొన్నారు.


మజ్జిగ, నిమ్మరసం ఇస్తున్న పోస్టల్ అధికారులు


గూడూరు తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావిజ్ఞప్తుల దినం సందర్భంగా అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరిస్తున్న తహశీల్దార్ సత్యవతి.

# ఎన్‌బికెఆర్ ఫలితాలు విడుదల


ఫలితాలను విడుదల చేస్తున్న డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి

కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ(అటానమస్) మొదటి, రెండవ మరియు మూడవ సంవత్సరం ఫలితాలను ఈ నెల 13వ తేదీన ఆ కళాశాల డైరెక్టర్ డాక్టర్ విజయకుమార్‌రెడ్డి విడుదల చేశారు. మొదటి సంవత్సరంలో 68శాతం, రెండవ సంవత్సరంలో 74శాతం, మూడవ సంవత్సరంలో 79శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో ఎక్కువ మంది 9గ్రేడ్ కంటే ఎక్కువ పాయింట్లు సాధించడం విశేషం. ఈ విద్యార్థులకు రాబోయే కాలంలో బహుళజాతి కంపెనీలలో ఉద్యోగాలు పొందేందుకు ఎక్కువ అవకాశాలున్నట్లు ఈ సందర్భంగా డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. కళాశాలకు స్వయంప్రతిపత్తి ఉన్నందున విద్యార్థులు పైచదువులకు పోవడానికి, పోటీ పరీక్షలు వ్రాయడానికి గాను అనువుగా సకాలంలో పరీక్షలు నిర్వహించి ఫలితాలను విడుదల చేయడం జరిగిందన్నారు. వివిధ పరిశ్రమల వారితో కళాశాల యంఓయు కుదుర్చుకున్నందు వల్ల, ఆ కంపెనీల వాళ్లు మూడో సంవత్సరం విద్యార్థులకు కళాశాలలోనే శిక్షణనిచ్చి, కోర్సు పూర్తి కాగానే ఉద్యోగాలు ఇస్తున్నారని పేర్కొన్నారు. మరిన్ని కంపెనీలతో ఎంఓయూలు కుదుర్చుకుని ఎక్కువమంది విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# రెవెన్యూ సర్వీసెస్ నూతన కమిటి


నూతనంగా ఎన్నికైన గూడూరు డివిజన్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్(రవీంద్రబాబు ప్యానెల్)

ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ గూడూరు డివిజన్ యూనిట్ ఎన్నిక ఇటీవల గూడూరు సబ్‌కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో జరిగింది. చొప్పా రవీంద్రబాబు ప్యానల్ గెలిచింది. అధ్యక్షుడిగా సైదాపురం తహశీల్దార్ యం.వి.కె.సుధాకర్‌రావు, కార్యదర్శిగా పి.అజ్మతుల్లాఖాన్, ఉపాధ్యక్షులుగా సబ్‌కలెక్టర్ ఆఫీసు అడ్మినిస్ట్రేషన్ అధికారి పి.గీతావాణి, సి.వి.వి.మన్‌శీరీషా, యస్.కె.అన్వర్‌జాన్, కార్యనిర్వాహక సభ్యులుగా ఎ.మల్లికార్జున, పి.వి.రాజేష్, జిల్లా కౌన్సిలర్‌గా ఆర్.చైతన్య , సంయుక్త కార్యదర్శులుగా సి.హెచ్.మురళీకృష్ణ, డి.నిరంజన్‌బాబు, యం.రోశయ్య, కోశాధికారిగా ఎ.అశోక్‌వర్ధన్, కార్యవర్గ సభ్యులుగా జి.శంకరయ్య, యస్.రూపా శ్రీకాంత్ ఎన్నికయ్యారు.

## కావలి కబుర్లు

# అందరి సహకారంతోనే నవనిర్మాణ దీక్ష

నవనిర్మాణదీక్ష విజయవంతం చేసినందుకు కావలి రూరల్ మండల నాయకులు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని రాజధాని కమిటీ సభ్యులు బీదా మస్తాన్‌రావు అన్నారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో రూరల్ మండల అధ్యక్షులు పాలడుగు రంగారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న మస్తాన్‌రావు మాట్లాడుతూ.. గత నెల తిరుపతిలో నిర్వహించిన మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కావలి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియచేస్తున్నామన్నారు. అదే విధంగా మండలంలో 5వేల ఇంకుడు గుంటలు ఏర్పాటు చేసినందుకు ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్‌సీ ఛైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం మేడా విజయకుమార్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ అలేఖ్య, ఎమ్‌పీపీ పర్రి మహేశ్వరి మండల నాయకులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బీదా మస్తాన్‌రావు

# వికలాంగుల సమస్యలను పరిష్కరించండి

వికలాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు కందుకూరి వెంకటసత్యన్నారాయణ అన్నారు. బుధవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద గత 16రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందవ వెంకట్రావు, వికలాంగులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటికి 17రోజులుగా వికలాంగులు రిలే నిరాహారదీక్షలు చేస్తుంటే అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. కలెక్టర్ చొరవచూపి వెంటనే పరిష్కరించాలన్నారు. అదేవిధంగా 18వ తేదీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లా పర్యటనకు వస్తున్నారని వికలాంగులు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళతామన్నారు. అధికారులు వికలాంగులు రోడ్డు పైకెక్కితే వారి సమస్య పరిష్కరించలేక పోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో సివిసి సత్యం, రామిరెడ్డి క్రిష్టారెడ్డి, వికలాంగుల నాయకులు మహబూబ్‌బాషా, సోమయ్య పాల్గొన్నారు.


వికలాంగులతో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు కందుకూరి

# రక్తదాతలు ప్రాణదాతలు



ర్యాలీని ప్రారంభిస్తున్న కమీషనర్ వెంకటేశ్వర్లు

రక్తదాతలు నిజమైన ప్రాణదాతలని, వారే సమాజసేవకులని మున్సిపల్ కమీషనర్ అన్నవరపు వెంకటేశ్వర్లు కొనియాడారు. మంగళవారం కావలి రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో వివిధ స్వచ్ఛంద సంస్థలచే ప్రపంచరక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీని నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... దేశంలో రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయని బాధితులకు రక్తం దొరకక ప్రాణాలు కోల్పోతున్నారని వారిని బ్రతికించేందుకు ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డా॥ బెజవాడ రవికుమార్, మన్నెమాల గోవిందరెడ్డి, అమరాయాదగిరి, రవి ప్రకాష్, ప్రసన్న, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# కుల కాష్టంలో రాష్ట్రం

(మొదటి పేజీ తరువాయి)

కాని రాదు. ఎన్నికల్లో చంద్రబాబు ఋణమాఫీ అంటే ఆడ, మగ, ముసలి, ముతక తేడా లేకుండా అందరూ ఓట్లేశారు. చంద్రబాబు సీఎం అయ్యాక అందరూ తమ అప్పు మాఫీ అయినట్లేనని సంబరపడ్డారు. కాని సవాలక్ష ఆంక్షలతో అంచెలంచెలుగా ఋణ మాఫీ అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ముఖ్యంగా బంగారు నగల మీద అప్పులైతే మాఫీ లేదన్నారు. చంద్రబాబు మాటను నమ్మి చాలామంది అప్పులు కట్టక వడ్డీలు పెరిగి, ఆస్తులు జప్తుకు గురై ఇప్పుడు అవస్థలు పడుతున్నారు. ఇక నిరుద్యోగ భృతి, ఇంటికో ఉద్యోగం వంటి అరచేతి వైకుంఠం వాగ్ధానాలెన్నో చంద్రబాబు ఖాతాలో ఉన్నాయి. ప్రజలు ఇదేమని చంద్రబాబును నిలదీయలేరు. వాళ్లకు అంత నోరు కూడా లేదు.

వాగ్ధానాలను విస్మరించిన ముఖ్యమంత్రిని కోట్ల మంది ప్రజలు ప్రశ్నించలేకపోయినా... గట్టోడు, మొండివాడు ఒక్కడుంటే చాలు. వాగ్ధానాలను విస్మరించిన నాయకులకు చుక్కలు చూపించవచ్చు. ఇప్పుడు రాష్ట్రంలో ముద్రగడ పద్మనాభం అదే చేస్తున్నాడు. ప్రజలను మెస్మరిజం చేసే చంద్రబాబుకు ముద్రగడ నిద్రలేకుండా చేస్తున్నాడు. కాపు రిజర్వేషన్ల హామీ తన మెడకు ఇంత బలంగా చుట్టుకుంటుందని చంద్రబాబు వూహించలేదు. అన్ని హామీల మాదిరిగానే దీనిని కూడా ప్రజలు మరచిపోతారనుకున్నాడు. వాస్తవంగా ముద్రగడ పద్మనాభం లేకుంటే కాపు రిజర్వేషన్ల హామీపై పట్టించుకునే నాయకులు కూడా అంతగా లేరు. కాపులలో కనిపించేది చిరంజీవి, పవన్‌కళ్యాణ్, బొత్స, దాసరి, కన్నా లక్ష్మీనారాయణ, పల్లంరాజు, సి.రామచంద్రయ్య, వంగవీటి , జ్యోతుల నెహ్రూ, గంటా శ్రీనివాసరావు... ఇంకా మరి కొందరు. వీళ్లెవరూ కులపోరాటాలకు ముందుకొచ్చి మిగతా కులాలను వ్యతిరేకం చేసుకోలేరు. ఎందుకంటే ఒక కులం ముద్రవేసుకుంటే వచ్చే నష్టం తీవ్రంగానే ఉంటుంది. మిగతా కాపు నాయకులు అటు అధికారపార్టీలో, ఇటు ప్రతిపక్ష వైకాపాలో అడ్జస్ట్ అయిపోయి ఉన్నారు. కాపు రిజర్వేషన్‌పై ఒక పార్టీగా వైకాపా కూడా గట్టిగా డిమాండ్ చేయలేని పరిస్థితి. ఎవరి స్వార్థం వాళ్లది కాబట్టి ముద్రగడ పద్మనాభం లేకుంటే కాపు రిజర్వేషన్ల హామీని కాపులే మర్చిపోయి ఉండేవాళ్ళు. చంద్రబాబు ఆశించింది కూడా అదే!

ముద్రగడ పద్మనాభం రూపంలో తన హామీ తనకే రివర్స్ అవుతుందని చంద్రబాబు పసిగట్టలేకపోయాడు. ఈరోజు ఆయన ప్రతిపక్ష నేత జగన్‌ను లెక్క చేయడం లేదు, కాని ముద్రగడ దెబ్బకు జడుసుకోవాల్సి వస్తోంది. ముద్రగడ ఇలా తగులుకుంటాడనుకోలేదు. కాపు రిజర్వేషన్ల కోసం ఇంత బలంగా పోరాడతాడనుకోలేదు. తన పార్టీలో కాపు నాయకులను మళ్లించి, వారి చేత విమర్శలు చేయించడం ద్వారా ముద్రగడను బలహీనపరచాలనుకుంటే, రాష్ట్రంలోని కాపు నేతలంతా ఏకమై ముద్రగడకు మద్దతుగా నిలిచారు. ముద్రగడ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన వైఖరితో ఇప్పటికే కాపులు చాలావరకు తెలుగుదేశానికి దూరమయ్యారు. ముద్రగడ విషయంలో మరింత మొండిగా వ్యవహరిస్తే రాజకీయ నష్టం భారీగానే ఉంటుందని అంచనా వేసిన చంద్రబాబు, వెనక్కు తగ్గి బేరానికి దిగొచ్చాడు.

ఇచ్చిన హామీలను అమలు పరచకుండా అమరావతి రాజధాని కథలు చెప్పుకుంటూ, ఎమ్మెల్యేలను కొంటూ ప్రతిపక్షాన్ని నిర్వీర్యం చేస్తున్నానని చంద్రబాబు సంబరపడుతున్న సమయంలో ముద్రగడ ఎపిసోడ్ ఆయనకు పెద్ద పీడకలగా మారింది.

## విజయ లేబొరేటరీ 31వ వార్షికోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న డా॥ పెంచలరెడ్డి

నెల్లూరులో తమ లేబొరేటరీ స్థాపించి 31 ఏళ్ళు అయ్యిందని విజయ లేబొరేటరీ అధినేత ప్రముఖ స్థూలకాయం, రోగ నిర్ధారణ శాస్త్రవేత్త డా॥ యం.పెంచలరెడ్డి అన్నారు. బుధవారం తమ లేబొరేటరీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 31ఏళ్ళలో దాదాపు 5లక్షల 20వేల మందికిపైగా రోగనిర్ధారణ పరీక్షలు చేసినట్లు వివరించారు. 51వేలకు పైగా బయాప్సీలు తదితర పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. 2000వ సంవత్సరంలో విజయ లేబొరేటరీకి అనుబంధంగా ఒబీసిటి క్లినిక్‌ను స్థాపించి వేలాదిమంది స్థూలకాయులకు శాస్త్రీయ పద్ధతుల ద్వారా (ఆయుర్వేద, యోగ, నేచర్‌క్యూర్) చికిత్సలు చేసి బరువు తగ్గించినట్లు తెలిపారు. అంతేకాకుండా ఆన్‌లైన్ లేబొరేటరి ద్వారా ప్రత్యేకమైన రోగనిర్ధారణ పరీక్షలు, థైరాయిడ్, హార్మోనల్ రిపోర్టులు 48గంటలలో ఇస్తున్నట్లు తెలిపారు. విజయా హెల్త్ సెంటర్ ద్వారా షుగరు, బి.పి., కొలెస్ట్రాల్, గుండెజబ్బు, స్థూలకాయం, కీళ్ళ నొప్పులు, మైగ్రేన్, కిడ్నీ, లివరు, ఆయాసం తదితర జబ్బులకు సంబంధించి మంచి ఆహారపు అలవాట్లు ద్వారా తగిన సూచనలు, సలహాలు అందజేస్తున్నామన్నారు. విజయ చిన్నపిల్లల హాస్పిటల్ ద్వారా పురిటి, చిన్నపిల్లలకు సంబంధించి ప్రత్యేక విభాగం వుందన్నారు. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రోగనిర్ధారణ పరీక్షలు, అధికబరువు, లావు తగ్గింపుకు 20శాతం డిస్కౌంట్‌ను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డా॥ యం.విజయ లక్ష్మి, డా॥ యం.రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

### భూగర్భ డ్రైనేజీ, నీటిపైపు లైన్ల నిర్మాణ పనుల్లో

# గోల్‌మాల్ గోవిందం



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కేతంరెడ్డి వినోద్‌రెడ్డి

నెల్లూరు నగర పరిధిలో త్వరలో రూ.580.29కోట్లతో నిర్మించబోయే భూగర్భ డ్రైనేజీ, రూ.556.67కోట్లతో నిర్మించబోయే మంచినీటి పైపులైన్ల నిర్మాణ పనుల్లో కమిషన్ల అవినీతి గోల్‌మాల్ గోవిందం అయిందని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేతంరెడ్డి వినోద్‌రెడ్డి పేర్కొన్నాడు. ఆదివారం నెల్లూరు ఇందిరాభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగర ప్రజలపై ఏడాదికి రూ.110కోట్ల భారం పడబోతోందని, నేతల కమిషన్ కక్కుర్తి పాపం నగర ప్రజలకు శాపంగా మారబోతోందని, ఈ విషయంపై పార్టీలను, జెండాలను, అజెండాలను ప్రక్కనపెట్టి పవిత్ర యుద్ధానికి అన్ని వర్గాలను కలుపుకుని సిద్ధం కాబోతున్నామని ప్రకటించారు. హడ్కో సంస్థ నిధులిస్తే 10.25శాతం వడ్డీ పడుతుందని, అదే జైకా నిధులైతే 0.3శాతం వడ్డీ పడుతుందని, ఎంతో మేలు జరుగుతుందని, గతంలో నెల్లూరు కార్పొరేషన్ కౌన్సిల్ కూడా జైకా నిధులే కావాలని తీర్మానం చేసి ఉందని ఆయన గుర్తు చేశాడు. 65కోట్లు ఆదాయం వచ్చే కార్పొరేషన్ ఏటా 110కోట్ల వడ్డీ చెల్లించగలదా అని ఆయన ప్రశ్నించాడు. హడ్కో నిధులతో రుణం తీసుకుంటే నగరంలోని ప్రతి వ్యక్తిపై 5లక్షల భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశాడు. భూగర్భ డ్రైనేజీని ఎల్ అండ్ టి కంపెనీకి, మంచినీటి పైపు లైన్ల పథకాన్ని మెగా ఇంజనీరింగ్ కంపెనీకి ఆన్‌లైన్ టెండర్ల ద్వారా ఒక పథకం ప్రకారం కట్టబెట్టారని, టెండర్ల విధానంలో కూడా గోల్‌మాల్ గోవిందం జరిగిందన్నారు. మంచినీటి పైపులైన్ల కోసం 650 కిలోమీటర్ల దూరం రోడ్లు ప్రక్కన గుంతలు తవ్వబోతున్నారని, కాలువలు తీయబోతున్నారని, ఇది ఒక దుర్మార్గపు చర్యని దుయ్య బట్టారు. ఈ సమావేశంలో చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సంగం షఫి, మహేష్, సుధీర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, దిలీప్‌రెడ్డి పాల్గొన్నారు.




# ‘రాజ్య’నాయకుడు

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారు. ఈరోజు మోడీ కేబినెట్‌లో ఉన్నవారిలో సీనియర్ వెంకయ్యానాయుడే! పాలనాపరమైన విధాన నిర్ణయాలలో వెంకయ్య అనుభవం మోడీకి ఎంతో అవసరం. కాబట్టే వెంకయ్యకు ఎంతో ప్రాధాన్యతనిస్తున్నారు. 1983 నాటికాలంలో ఈ రాష్ట్రంలో బీజేపీ నామమాత్రంగా కూడా వుండేది కాదు. ఈ పార్టీలో ఎందుకు వెంకయ్య, అది ఉత్తరాది వాళ్ల పార్టీ అని పలువురు కాంగ్రెస్ నాయ కులు తనను చిన్నచూపు చూస్తూ మాట్లాడినా వెంకయ్య లెక్క చేయలేదు. ఆరోజు పార్టీ నాకేం చేస్తుంది అని ఆయన ఆలోచించ లేదు. పార్టీకి నేనేం చేయాలి అన్నదానిమీదే పని చేశాడు. 1982లో బీజేపీ ఆవిర్భవించింది. 1983లో ఎన్నికలు. రాష్ట్రంలో ఓ పక్క ఎన్టీఆర్ ప్రభంజనం వుండింది. అలాంటి గాలిలో కూడా ఉదయగిరి నియోజకవర్గం నుండి వెంకయ్య నాయుడు 20వేల ఓట్ల తేడాతో గెలిచి, ఈ రాష్ట్రంలో బీజేపీ ఉనికిని నిలబెట్టాడు. అసెంబ్లీ సమావేశాలలో తన వాగ్ధాటితో ప్రభుత్వాన్ని ముప్పతిప్పలు పెట్టి అసెంబ్లీ టైగర్‌గా కీర్తికెక్కాడు.

1978లో ఉదయగిరి నుండే జనసంఘ్ ఎమ్మెల్యేగా మొదలైన ఆయన రాజకీయ ప్రస్థానం 1983లో బీజేపీ ఎమ్మెల్యేగా మలుపు తిరిగింది. 1985లో ఆత్మకూరు నుండి ఓడిపోవడం ఇంకో మలుపు... ఎక్కడైనా నాయకుడు ఓడిపోతే రాజకీయ పరుగు కూడా మందగించాలి. కాని వెంకయ్యానాయుడు ఓడిపోయేకొద్దీ వేగం పెంచాడు. ఆ తర్వాత బాపట్ల, హైదరాబాద్‌లలో లోక్‌సభ అభ్యర్థిగా పోటీచేసి ఓటమి చెందినా, ఆ పరాజయాలనే తన ఢిల్లీ మార్గానికి మెట్లుగా మలచుకున్నాడు. బీజేపీ రాష్ట్ర శాఖ నుండి జాతీయ స్థాయికి ఎదిగాడు. పార్టీ ప్రధాన కార్యదర్శిగా, ఉపాధ్యక్షుడిగా పదవులు నిర్వహించి ఎన్డీఏ హయాంలో పార్టీ అధ్యక్షుడిగా వాజ్‌పేయి, అద్వానీల మధ్య కుర్చుని తన జీవిత స్వప్నాన్ని సాకారం చేసుకున్నాడు. గత ఎన్డీఏ హయాంలో కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రిగా పనిచేసి ఆ పదవికి వెలుగుతెచ్చినా, ఆ తర్వాత పదేళ్ల ప్రతిపక్షంలో వుండి యూపిఏ ప్రభుత్వ వైఫల్యాలపై సమరం సాగించినా... అది వెంకయ్యకే సాధ్యం.

అసలు ఈ పార్టీ ఉంటుందా? నిలుస్తుందా? నిలిచినా గెలుస్తుందా? అన్న వాతావరణం వున్న కాలంలో ఆయన పార్టీ కోసం నిలబడ్డాడు. పార్టీ కోసం కష్టపడ్డాడు. పార్టీ కోసం దేశ మంతా పరుగులు పెట్టాడు. కాబట్టే ఈరోజు పార్టీ కూడా ఆయన పట్ల అదే గౌరవం చూపిస్తోంది. కంగ్రాట్స్ వెంకయ్య!

# నేను అమాయకుడిని కాదు

## - విజయవాడలో వెంకయ్య




నాలుగోసారి రాజ్యసభకు ఎంపిక కాబడిన సందర్భంగా జూన్ 16వ తేదీ సాయంత్రం విజయవాడలోని యన్.టి.ఆర్. హెల్త్ యూనివర్శిటీ ప్రాంతంలోని ‘ది వెన్యూ’లో ఆయన అభిమానులు ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సభలో వెంకయ్యానాయుడు పాల్గొని మాట్లాడాడు. తాను ఏ ఊరికి వెళ్లినా ఎంతో సాధారణంగా వుండేవాడినని, తెలిసినవాళ్ళ ఇళ్లు సందర్శించడం, రోడ్డు ప్రక్కన పునుగులు తినడం, దోశల బండ్ల వద్ద దోశలు తినడం వంటివి తనకు చాలా ఇష్టమైనవని, కానీ ఇప్పుడు తీవ్రమైన పని వత్తిడితో పాటు కొన్ని భద్రతా కారణాల వల్ల ఎవరినీ కలవలేక పోతున్నానని, అందుకోసమే తానేదన్నా ఊరికి వెళ్లినప్పుడు ఇలాంటి మీట్ & గ్రీట్ అనే ఆత్మీయ సభ ద్వారా తన వాళ్ళందరినీ తాను, తనని తన వాళ్ళు కలుసుకునే అవకాశం కలుగుతుందని అన్నారు.

ఈ సందర్భంగా తన 4వసారి ఎంపిక విషయమై ప్రస్తావిస్తూ, పత్రికలు విమర్శకులు రకరకాల ప్రచారాలు చేశాయని, మూడుసార్లకు మించి రాజ్యసభ ఇవ్వరని కొందరు, నియమ నిబంధనలు అడ్డొస్తాయని మరికొందరూ, చంద్రబాబు అవకాశం ఇస్తానన్నాడు కాబట్టి ఆయనతో సన్నిహితంగా వుంటున్నానని ఇంకొందరూ... ఎవరికి తోచిన విధంగా వారనుకున్నారని అంటూ... తాను అమాయకుడిని కాదని, పార్టీ జాతీయ అధ్యక్షుడిగా చేసి, కేంద్రంలో సీనియర్ నాయకుడిగా వుంటూ ప్రాంతీయపార్టీల నుండి రాజ్యసభ తీసుకునేంత పిచ్చోడిని కాదని అన్నారు.

ఎప్పుడూ ఎన్నికల ప్రచారంలో పాల్గొనని తన శ్రీమతి కూడా 2014 ఎన్నికల్లో నెల్లూరులో ప్రచారం చేసిందని మోడీ ప్రధానమంత్రి కావాలనే తాను ప్రచారంలో పాల్గొంటున్నానని ఆమె చెప్పిందంటే మోడీ ప్రభావం ఏ స్థాయిలో వుందో మనం ఊహించుకోవచ్చని అన్నాడు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నవ్యాంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన ప్రసంగంలో వెంకయ్యానాయుడిని పొగడ్తలతో ముంచెత్తాడు. బీజేపీ వంటి పార్టీ సిద్ధాంతాలను కూడా ప్రక్కనపెట్టి వెంకయ్యానాయుడికి 4వ సారి రాజ్యసభ ఇచ్చిందంటే అది వెంకయ్య ఘనతకి నిదర్శనమని అన్నాడు. ముఖ్యమంత్రితో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు, బీజేపీ, టీడీపీ నాయకులు, వెంకయ్య ఆప్తులు పాల్గొని ఆయనని అభినందించారు.

# నెల్లూరులో రక్షణ మంత్రి

భారత ప్రధాని నరేంద్రమోడీ క్యాబినెట్‌లో అత్యంత సమర్థుడిగా, నిజాయితీ పరుడుగా పేరుపొందిన కేంద్ర రక్షణ శాఖామంత్రి మనోహర్ పారికర్ ఈ నెల 16వ తేదీన నెల్లూరు పర్యటనకు వచ్చారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళు గడిచిన సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించేందుకు బీజేపీ కేంద్రమంత్రులు, నేతలు దేశ వ్యాప్తంగా వివిధ నగరాలలో బహిరంగ సభలు నిర్వహిస్తుండడం తెలిసిందే! ఈ నేపథ్యంలోనే నెల్లూరు నర్తకి సెంటర్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో మనోహర్ పారికర్ పాల్గొన్నారు. ఈ రెండేళ్ళలో ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన పథకాలను, సాధించిన విజయాలను, విదేశాంగ విధానంలో చోటుచేసుకున్న మార్పులను వివరించారు. అంతర్జాతీయ ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ప్రపంచ వ్యాప్తంగా మోడీ చేస్తున్న కృషిని ఆయన వివరించారు. దేశ రక్షణకు సంబంధించి తీసుకుంటున్న ఏర్పాట్లపై మాట్లాడారు. అలాగే ఆరోజు పర్యటనలో ఆయన ముందుగా వెంకటాచలంలోని అక్షర విద్యాలయాన్ని, స్వర్ణభారత్ ట్రస్ట్‌ని సందర్శించారు. ట్రస్టులో జరుగుతున్న సేవా కార్యక్రమాల గురించి తెలుసుకుని మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్‌ను అభినందించారు. అక్కడ నుండి నెల్లూరు చేరుకున్న ఆయన బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఏపికి ప్రత్యేకహోదా విషయంలో న్యాయపరమైన చిక్కులు ఉన్నాయని, కాబట్టి ఈ రాష్ట్రాన్ని ప్రత్యేకరాష్ట్రంగా గుర్తించి ఆర్థిక సాయాన్ని అందిస్తున్నామని


పోలీస్ గ్రౌండ్‌లో మనోహర్ పారికర్‌కు స్వాగతం పలుకుతున్న బీజేపీ నాయకులు

చెప్పారు. ఇప్పటికే పలు కేంద్ర ప్రాజెక్టులను రాష్ట్రానికి మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. చైనా సరిహద్దుల్లో చొరబాట్లు లేవని, అక్కడ ఫెన్సింగ్ లేకపోవడం సమస్యగా ఉందన్నారు. విదేశాల నుండి నల్లధనాన్ని వెనక్కి తెప్పించేందుకు ప్రభుత్వ పరంగా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఏపిలోని కర్నూలు, మచిలీపట్నం, నిమ్మకూరులలో రక్షణశాఖ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.







Edited, Published, Printed & Owned by **THUNGA SIVAPRABHATH REDDY**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at **Roopa Graphics**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-**THUNGA SIVAPRABHATH REDDY,** Executive Editor-**G.SREENIVASULU REDDY**. e-mail: roopagroup@yahoo.com